సంపుటి 8 సంచిక 4 మే - జూన్ 2020

# పల్లెసృజన

www.pallesrujana.org

గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

honeybee.org
Vol-8 Issue-4







# విద్యావిధానం పరిసర ప్రకృతిపై ఆధార పడాలి!



నర్సరీ క్లాసులో నేనొకసారి తప్పిపోయిన గొర్రెపిల్లని వెతుక్కుంటూ ధైర్యంగా మంచు లోయలోకి వెళ్ళిన పాల్లీలు కథ వున్న చిక్కని రంగురంగుల పుస్తకాన్ని ఆరేళ్ళ గ్రాహం కి ఇచ్చి చదవమన్నాను. వాడు దాన్ని చాలా ఇష్టంగా చదవసాగాడు.

"రౌనాల్డ్ అనే పాల్లీలు పచ్చని ప్రదేశంలో ఓచోట నివసించేది"...

అకస్మాత్తుగా ఆగిపోయి తీక్షణంగా పొల్లీలు బొమ్మవంక చూస్తూ వుండిపోయాడు. బొమ్మలోని పొల్లీలు నవ్వుతున్నట్లుగా చిన్న చిన్న కొమ్ములతో, పెద్ద శరీరంతో గోళీల్లాంటి నల్లని మెరుస్తున్న కళ్ళతో ఆకర్షణీయంగా ఉంది. వాడు నన్ను 'ఇది ఏ జాతికి చెందిన గొర్రె'. దానికి నేను 'జాతా?' అని తెల్లబోయాను.

'ఆ అవును ఇది ఏ గొర్రె జాతికి చెందింది?'.

'నాకు తెలియదు' అన్నాను.

'ఏంటీ నీకు గొర్రెల జాతుల గురించి తెలియదా?'.

అప్పుడు గ్రాహం "టోనీ ఒక్క నిమిషం ఇక్కడికి రా ఈ గొర్రె జాతి గురించి నాకు తెలుసుకోవాలని వుంది".

ఎర్రని బుగ్గలు, చీమిడి ముక్కుతో బొద్దుగా వున్న టోనీ వచ్చాడు. సరే బొమ్మని చూద్దాం అన్నాడు. తప్పేది లేక వాటికి కనిపించేలా పుస్తకం పట్టుకున్నాను నేను. పెద్దగా తెల్లగా, నల్లని మచ్చలతో మెరుస్తున్న కళ్ళున్న గొర్రె బొమ్మను చూశాడు.

'టీచర్ ఇది మేషం జాతా లేక సాఫోక్ జాతా?' అని నన్నే అడిగాడు.

'నాకు తెలియదు' విషాదంగా అన్నాను.

'మీకు ఈ గొర్రెను గురించి తెలియదా?' అని టోనీ మళ్ళీ అడిగాడు.

దానికి నేను జవాబు చెప్పలేదు. ఈ సమయానికి ఓ చిన్న గుంపు తయారైందక్కడ.

ఇంతలో టోనీ "ఇది ఖచ్చితంగా లాంకెస్టర్ జాతి కాదు. ఎందుకంటే బొమ్మలో ఇక్కడ తక్కువ ఎత్తులో కల ప్రవేశ ద్వారం వుంది. "అవునవును" అన్నారంతా.

నేను ఎందుకు? అని అడిగేలోపల గ్రాహం వివరించాడు. 'లాంకెస్టర్ పొడుగుకాళ్ళ జాతి, ఇవి చిన్న గేట్లను దూకి పోగలవు".

"ఇది బిక్సెల్ జాతా?" అని బొద్దుగా వున్న ఒక అమ్మాయి బొమ్మను తీక్షణంగా చూస్తూ అంది.

"ఇది ఒక దవే జాతి".

"బిక్సెల్ జాతి గొర్రెలకి మొహాలు తెల్లగా వుంటాయి. నల్లగా కావు" అని గ్రాహం అన్నాడు.

ఆ తర్వాత పిల్లలంతా పుస్తకాన్ని పేజీ పేజీ చూస్తూ పోలీలు పది గొర్రె ఏ జాతికి చెందిందో నిర్ధారించే పని నిమగ్నమయ్యారు.

పక్క తరగతిలోనుంచి ఒక అమ్మాయిని పిలిపించారు. ఆమె వచ్చి ఎగాదిగా బొమ్మను చూసి "నా ఉద్దేశ్యంలో ఇది 'బ్లూ దే మైన్' లేదా 'రూగ్ దే క్లిఫ్ట్' జాతిదై వుంటుంది" అని నావంక చూస్తూ కళ్ళెగరేస్తూ "అవి ఫ్రెంచి జాతులు".

(మూలం : *Phinn Gervase, 1999, Other side of the Dale, London : Penguin, p 288*)

ఎప్పుడైనా విద్యార్థులనుంచి మేము నేర్చుకున్నాము అని ఉపాధ్యాయులు చెప్పుకునే రోజు వస్తుందా? ఈ కథ మన విద్యా వ్యవస్థని కొంతైనా మార్చకపోతే ఇంకేం మార్చగలదు? గొర్రెల కాపర్ల పిల్లలయినా జ్ఞానం లేనివాళ్ళు కారు. పుష్కలమైన ప్రకృతి సంపద ఎక్కువగా వున్న ప్రాంతాల పిల్లలకి ఇకనుంచైనా ప్రకృతి ఆధారంగా ప్రత్యేక విద్యా విధానాన్ని ఏర్పాటు చేయగలమా?

- పాఠీకీ 21(2) - 2010.

Vol-8, Issue - 4 May - June 2020

విషయ సూచిక

# పల్లెసృజన

సంపుటి-8 సంచిక-4 మే-జూన్ 2020

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959, 98660 01678
E-mail : president@pallesrujana.org
Visit at :www.pallesrujana.org

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
**బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం.**

సంపాదకులు :
**అమ్మనబోలు శశిమోహన్.**

ఉప సంపాదకులు :
**పల్లి వీర రాఘవ రెడ్డి**

సలహాదారులు :
**ప్రొ. అనిల్ గుప్త,**
**పి. చంద్రకాంత్ శర్మ,**
**నాగళ్లమూడి దుర్గాప్రసాద్,**
**అమ్మనబోలు శ్రీనాథ్.**

కార్టూన్స్ : **వెంకట్**

డిజైనింగ్ & ప్రింటింగ్ :
**నరేంద్ర గ్రాఫిక్స్**, హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail : narendragrafixhyd@gmail.com

**Rs. 1,000/-**
**for 5 years Subscription**



వంశ పారంపర్య సృజనకారుడు శివాంజనేయులు 3



10వ ద్వైవార్షిక పోటీ విజేతలు 7



రైతుల కొరకు రైతులు తయారు చేసిన వ్యవసాయ పనిముట్లు 11



గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్స్ 18



సివిజర్ పద్ధతిలో మామిడి తోటలో సిరులు పండించిన నాగం రఘుమారెడ్డి 22



డా. ఏపిజె అబ్దుల్ కలాం 'ఇగ్నైట్-2019' పోటీ విజేతలు 24



95 వసంతాలు అలుపెరుగని 'సేవానిరతుడు' 'వైద్య' విశ్వనాథం 27



ఆయుర్వేద జ్ఞాన మథనం- ఔషధ గుణాలలో మేటి 'తేనె' మరియు 'పసుపు' 30



స్పందన 32

కవర్ లోపలి పేజీలో ...
విద్యావిధానం పరిసర ప్రకృతిపై ఆధార పడాలి!
అమ్మకానికి సిద్ధంగా వున్న రైతుల కోసం రైతుల ఇన్నోవేషన్లు
వెనుక పేజీలో :
ప్రస్తుత సీజన్‌లో రైతులకు అవసరమైన ఇన్నోవేషన్లు

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix**, 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010,Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. -500094, Telangana State, Editor : **J. Sasimohan.**

**HoneyBee Regional Collaborators & Publications**

| | | |
|---|---|---|
| **Honey Bee (English)**<br>AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank, Navrangpura, Ahmedabad - 380 009 Gujarat, India.<br>Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org | **Karshakan Samsarikkate (Malayalam)**<br>Fr Hubby Mathew<br>Peermade Development Society<br>Peermade, Idukki - 685531,<br>Kerala hmathew@gmail.com | **Nam Vali Velanmai (Tamil)**<br>Mr P Vivekanandan<br>45, T P M Nagar Virattipathu,<br>Madurai - 625010 Tamil Nadu<br>vivekanvi@gmail.com |
| **Palle Srujana (Telugu)**<br>Brig Pogula Ganesham VSM (Retd)<br>102, Vayupuri, Sainikpuri Post<br>Secunderabad-500 094 Telangana.<br>president@pallesrujana.org, www.pallesrujana.org | **Loksarvani (Gujarati)**<br>SRISTI, P O Box No.15050<br>Ambawadi Ahmedabad - 380015 Gujarat<br>loksarvani@sristi.org | **Sujh-Bujh Aas Paas ki (Hindi)**<br>SRISTI, P O Box No.15050<br>Ambawadi Ahmedabad - 380015 Gujarat<br>loksarvani@sristi.org |

# పశు సంపదతో సమాజ సమృద్ధి - స్వావలంబన

పాడి - పంట ఉంటేనే గ్రామాలు, సమాజాలు కళకళలాడుతాయని అంటారు. అది అక్షరాలా నిజం. పుష్కలం, సమృద్ధి, స్వావలంబన సమాజ అభివృద్ధికి లక్షణాలు. ప్రకృతితో సంయమనంగా, శ్రమను తోడు చేస్తూ అన్ని ప్రాణులను గౌరవిస్తూ, వాటిని పోషించడానికి కావలసినవనరులను, ఆహార విహారాలను సక్రమంగా ఏర్పాటు చేస్తూ, ప్రకృతిని మిత్రుడిగా, పక్షులు, పశువులు తోటి సహజీవులుగా గౌరవిస్తూ ఆనందంతో ముందుకు సాగుతూ వుండే పైన వర్ణించిన పరిస్థితి మన సమాజంలో వస్తే ఆదర్శనీయం.

పశు సంపద నిజంగా సంపదను సృష్టిస్తుంది. ప్రపంచంలోని పశు ఆధారిత ఆహారము, ఇతర వాడుక వస్తువుల డిమాండు అత్యధికంగా గత దశాబ్దాలుగా పెరుగుతుండటం వల్ల అన్ని దేశాలు పశు సంపదపై వారి దృష్టిని కేంద్రీకరించాయి. ప్రభుత్వాల దృష్టిలో పశు ఆధారిత ఆహారం వల్ల ప్రజలకు పుష్టికర ఆరోగ్యం అందుబాటులో ఉంటుంది. అంతే కాక ఎగుమతులకు మంచి అవకాశం ఉంటుంది. రెండు విధాలా లాభకరమైన ఈ దృక్పధంతో భారత ప్రభుత్వం కూడా అన్ని రాష్ట్రాలతో కలిసి పశు సంపదపై ఆధారపడే రైతులను, వ్యాపారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నది. భారత దేశం పశువుల (ఎద్దులు, ఆవులు, గేదెలు) సంఖ్యలో ప్రపంచంలో 18.5 కోట్లతో రెండవ స్థానంలో ఉంది. 6.3 కోట్ల గొర్రెలతో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. 13.3 కోట్ల మేకలతో రెండవ స్థానంలో వుంది. పందులు 4.1 కోట్లతో మూడవ స్థానంలో ఉంది. కోళ్ళ సంఖ్య మన దేశంలో తక్కువగా ఉన్నందున మొదటి ఐదు స్థానాల్లో భారతదేశం రాలేకపోయింది. ప్రపంచ పశు ఉత్పత్తులలో మనదేశంకు అంత గొప్పగా లేదు. దాదాపు 30 వేల కోట్ల ప్రపంచ పశువుల సంఖ్యలో మనదేశం దాదాపు 400 కోట్ల మాత్రమే. (మూలం : ది ప్రింట్ ఆఫ్ ఇండియా, మార్చి 5, 2020)

పశువులు, గొర్రెలు, మేకలు, పందులు పెంచడం వలన దేశ ఆహార వ్యవస్థ బలపడుతుంది. వ్యవసాయ వ్యర్థాలు, బోరంబోకు భూముల్లోని గడ్డి, చెట్లు, చేలు ప్రధానంగా వీటికి మేతవుతాయి. పశువుల వ్యర్థాలను మనుషులు వ్యవసాయంలోను, వారి జీవన విధానంలోను ఉపయోగించి, చెట్టునుండి పశువులకు పశువుల నుండి పొలాల్లోకి, పొలాల నుండి పంటకు, పంట నుండి మానవులకు ఒక వృత్తాకారంగా వనరులు అందుతూ వుండాలి. ఈ వృత్తాకార వనరుల వినియోగం ప్రతి పల్లెనుండి గ్రామ సమూహాలకు, అలాగే జిల్లాలకు, రాష్ట్రాలకు చివరగా దేశం వరకు అమలు జరగాలి. పశు సంపదను ఒక ఆహార మార్గంగా కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని వృద్ధి పరిచేదిగా, సమృద్ధిని సాధించడానికి తోడ్పడేదిగా గ్రామ సమూహాల స్వయం సాధికారతను సాధించడానికి ఒక ప్రధాన మార్గంగా అర్థం చేసుకోవాలి. సాంప్రదాయపరంగా పశువులను పెంచే, పక్షులను పెంచే వీరు, వాటిని తిరిగి అమలుపరచాలి.

పశువుల పేడలో, మూత్రంలో ఎన్నో రకాల అవసరమైన వస్తువులను, ఎరువులను, మందులను తయారు చేయవచ్చునన్న విషయం అందరికీ విదితమే. అయితే వీటిని సద్వినియోగం చేస్తూ, విరివిగా అమలు చేయాలంటే సరళమైన సాంకేతికతను దీనిలో రావాలి. చిన్నచిన్న యంత్రాలు, పరికరాలు గ్రామ స్థాయిలో తయారు చేసి పంపిణీ చేస్తే, ప్రజలు వీటిని విరివిగా వాడి ఉత్పాదకతను అభివృద్ధి చేసుకుంటారు. దాంతో పశువుల వ్యర్థాలను సరిగ్గా ఉపయోగించడానికి ప్రజలు ముందుకు వస్తారు. ప్రోత్సాహం అధికమవుతుంది.

పల్లెసృజన, ఎస్.ఐ.ఎఫ్. హనీబీ నెట్‌వర్క్ సేకరించిన 'గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ల'లో పశువుల ఆహారంపై, వాటి వ్యర్థాలను ఉపయోగించడంపై, వాటితో ఎన్నో వస్తువులు తయారు చేయడానికి, ఎరువులు, మందులు తయారు చేయడానికి ఎన్నో ఉన్నాయి. వీటిల్లో రాబోయేవి గత 73 పల్లెసృజన సంచికల్లో ప్రచురించాము. ముందుకు కూడా ఇవి ప్రచురిస్తాము. ప్రభుత్వాలు, పంచాయతీలు వీటిని పరిశీలించి తగిన రీతిలో ప్రజలకు అందేలా చేసి, వాడుకలోకి తెస్తారని పల్లెసృజన విశ్వసిస్తున్నది. పరిశోధన శాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో వున్న సౌకర్యాలతో మరిన్ని కొత్త పరికరాలు పశు సంబంధిత రంగానికి అందజేస్తారని ఆశిస్తున్నాము. వ్యాపారవేత్తలు, మేనేజ్‌మెంట్ సంస్థలు, విద్యార్థులు ఈ పరికరాలను ప్రజలకు, వ్యాపార దిశగా చేరవేయటానికి, వాటి ద్వారా ప్రజలు తయారు చేసిన వస్తువులను, మందులను, ఎరువులను మార్కెటింగ్ చేయడంలో ముఖ్యపాత్ర వహించాలి. ఇదొక వ్యాపారవృత్తం. పశు సంపదతో గ్రామస్థులు ఆర్థికంగా ఎదగడానికి ఈ వృత్తం ఎంతగానో తోడ్పడుతుంది. ఇందులో ముఖ్య పాత్రధారులైన సైంటిస్టులు, వ్యాపారవేత్తలు, కళాశాలలు రైతులతో సంధానం చేసి ఈ పశు సంపద వర్గాన్ని అభివృద్ధి మార్గంలో పెట్టాలి. పంచాయతీ సంస్థలు, జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వర్గానికి ప్రోత్సాహంగా తగు చర్యలను తోడు చేయాలి.

రైతు అంటే ఒక పంట పండించేవాడుగానే కాక, పశు సంపదను కూడా పెంచగలడన్న అభిప్రాయం సదా సమాజంలో అందరు అర్థం చేసుకొని, అభివృద్ధి ప్రణాళికలు, ఆర్థిక సంస్థలు, సాంకేతిక సాధనాలు, పరిశోధనా ఫలితాలు ఈ పశు వర్గాన్ని సద్వినియోగం చేస్తూ వినియోగించడానికి తోడ్పడితే దేశంలో ఆత్మనిర్భరత, స్వయం సాధికారత, సమగ్ర ఆరోగ్యం, ప్రకృతి రక్షణ అన్నీ సాధించడం సులభమవుతుందని మా విశ్వాసం.

మీరంతా ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటా, ప్రకృతి సమృద్ధిగా మీకు లభించాలని పల్లెసృజన కుటుంబం తరఫున మనసారా కోరుతూ......



భవదీయ

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)



# వంశ పారంపర్య సృజనకారుడు శివాంజనేయులు

- [illegible]
- [illegible]

వంశ పారంపర్యం అనేది ఒకప్పుడు స్థిరాస్తుల వరకు మాత్రమే వుండేది. మరి నేడు ! రాజకీయం, సినిమాలు, వ్యాపారాలు ఇలా పోల్చుకుంటూ వెళ్తే ఎన్నెన్నో, ఎందరో వంశ పారంపర్యతను కొనసాగిస్తూ వస్తున్నారు. అటువంటి కోవలోకి ఇప్పుడు ఒక ఇన్నోవేటర్ కూడా చేరిపోయాడు. జులై–ఆగస్టు 2010, పల్లెసృజన పత్రికలో ఒక సైకిల్‌కు మోటారును అమర్చుకుని తన కూలీ పనికోసం ఎంతో దూరం వెళ్ళి పనులు చేసుకునే 'వెంకటేశ్వర్లు' అనే ఇన్నోవేటర్ ను గురించిన కథనాన్ని ప్రచురించటం జరిగింది. 2011 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో 'పల్లెసృజన' మరియు అట్లాంటా ఫౌండేషన్ వారు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన "రిపబ్లిక్ డే రైడ్ – 2011" పేరుతో దేశవ్యాప్తంగా పునాది స్థాయిలో తయారైన 'సైకిల్ ఇన్నోవేషన్'లను ప్రదర్శించటం జరిగింది. ఆ ప్రదర్శనలో వెంకటేశ్వర్లు తయారు చేసిన సైకిల్‌ను కూడా ప్రదర్శించడమైంది. ఈ ప్రదర్శనలో మన దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 13 మంది ఇన్నోవేటర్లు తమ సైకిల్ ఇన్నోవేషన్లను ప్రదర్శించారు. ఈ వెంకటేశ్వర్లు కుమారుడే ప్రస్తుతం మీకు పరిచయం చేయబోతున్న 'శివాంజనేయులు'.

2011లో 'రిపబ్లిక్ రైడ్–2011'లో పాల్గొన్న తర్వాత కొద్ది రోజులకే వెంకటేశ్వర్లు మరణించాడట. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు నాడు బ్రతుకు తెరువు కోసం హైదరాబాద్‌కు వలస వచ్చి వుండేవాడు. ఆయన మరణం తర్వాత అతని కుమారుడైన శివాంజనేయులు చిన్న వయసులో హైదరాబాద్ మహానగరంలో బ్రతుకు కొనసాగించడం చేతకాక, స్వంత వూరు చిలకలూరిపేటకు వెళ్ళిపోయి తన స్వగ్రామంలోనే జీవనం కొనసాగిస్తూ వున్నాడు.

సాధారణంగా ఎక్కువ మందిలో తల్లిదండ్రుల లక్షణాలలో ఏదో ఒకటి పిల్లలకు అబ్బుతుంది అని మనం వింటూ వుంటాం. అలాగే తండ్రి వెంకటేశ్వర్లు 'సృజనాత్మక' శక్తి శివాంజనేయులుకు అబ్బింది.

తనకు బ్రతుకే భారంగా నడుస్తున్నా సరే తన ఆలోచనలకు మాత్రం ఎప్పుడూ పదును పెడుతునే



తండ్రి వెంకటేశ్వర్ల రావు 2010లో తయారు చేసిన ఇన్నోవేషన్

వుండేవారు. బ్రతుకు తెరువు కోసం గుంటూరు లోని ఒక పవర్ స్ప్రేయర్ మెకానిక్ వద్ద కూలీకి కుదిరి అతనివద్ద పని చేసుకుంటూ, పవర్ స్ప్రేయర్ల రిపేర్లు చేసుకుంటూ, ఆ వృత్తిలో మంచి ప్రావీణ్యతను సంపాదించుకున్నారు శివాంజనేయులు. ఆ స్ప్రేయర్ల రిపేరు చేసేటప్పుడు రైతులతో మాట్లాడుతూ వారి పంట పొలాలను పరిశీలించడం, వారు ఎదుర్కొంటున్న కష్ట నష్టాలను చూడటం జరిగింది. అప్పుడు ఈ రైతులకు ఈ స్ప్రేయర్ మరింత ఫలవంతంగా తయారయ్యేలా ఏదైనా చేస్తే బాగుంటుంది కదా అని ఆలోచించారు. గుంటూరు ప్రాంతంలో ఎక్కువగా మిరప, పొగాకు పంటలు పండిస్తూ వుండేవారు. ఆ పంటలకు పిచికారి చేసే విధానాన్ని చూసి ఒక ఆలోచన వచ్చింది శివాంజనేయులుకు. అలా బయటకు వచ్చింది ఓ ఇన్నోవేషన్. అది రైతులకు కూలీల ఖర్చును, శ్రమను, ఇంధనాన్నే కాక సమయాన్ని కూడా తగ్గించేలా ...... లోనే ఒక పవర్ స్ప్రేయర్‌కు మార్పులు చేశారు. ఈ స్ప్రేయర్‌తో మిరప, ఇతర కూరగాయ పంటలలో ఒకేసారి మూడు సాళ్ళకు పురుగు మందును పిచికారి చేయవచ్చు. సాధారణంగా పురుగు మందును ఒక్కో సాలుకు పిచికారి చేస్తారు. పంట కొద్దిగా పెద్దదైన తర్వాత రెండు సాళ్ళకు పిచికారి చేస్తారు. పంట చిన్నగా వున్నప్పుడు రెండు సాళ్ళకు ఒకేసారి పిచికారి చేయటం వల్ల ఎక్కువ మందు నేలపైన వృధాగా పడిపోయి రైతుకు కొంత శ్రమ తగ్గుతుందే కాని, ఖరీదైన మందు వృధా కావడం వల్ల రైతుకు ఖర్చు పెరుగుతుంది. ఈ సమస్యకు సులువైన పరిష్కారం కనుగొన్నారు శివాంజనేయులు. పిచికారి చేసే నాజిల్ పిడికి



స్ప్రేయర్ పంపుసెట్‌తో శివాంజనేయులు



స్ప్రేయర్ ఇన్నోవేషన్‌తో శివాంజనేయులు

అడ్డంగా మరో పైపును ఏర్పాటు చేసి, దానికి సాళ్ళ దూరానికి తగినట్లుగా మూడు సాళ్ళకు ఒకేసారి పిచికారి జరిగేలా మూడు నాజిల్సను ఏర్పాటు చేశారు. ఇలా చేయటం వల్ల ఒక్కో సాలుకు ఒక్కోసారి తిరగాల్సిన పని తప్పుతుంది. అంటే ఒకేసారి మరో రెండు సాళ్ళు తిరగాల్సిన శ్రమను తగ్గించారు. పిచికారి చేయాల్సిన మందు నేరుగా పైరుపైనే పడుతుంది కాబట్టి పురుగు మందు వృధా సమస్యే లేదు. ఈవిధంగా పురుగు మందు వృధాను అరికట్టడం ద్వారా మరియు మూడు సాళ్ళకు ఒకేసారి పిచికారి కావటం వల్ల మూడు పర్యాయాలకు ఖర్చయ్యే పెట్రోలు ఒకేసారి పని చెయ్యటం వల్ల ఇంధనం ఖర్చు మిగిల్చారు. ఒక్క ఎకరం పురుగు మందు పిచికారికి అయ్యే కూలీ ఖర్చు మూడు ఎకరాల పంటకు పిచికారి చెయ్యడానికి సరిపోతుంది. ఈవిధంగా కూలీల ఖర్చు, శ్రమ మిగిల్చారు. అంటే ఒక్క చిన్న ఆలోచనతో శ్రమ, పురుగు మందు, ఇంధనం, కూలీల ఖర్చు మిగిలించవచ్చన్నమాట.

తెలివైన వారు తన ఆలోచనను ఒక్క సమస్య పరిష్కారంతో ఆగిపోరు. అతని ఆలోచన ఒక్కసారి విజయవంతం అయ్యిందా మరెన్నో రకాలుగా ఆ ఆలోచనలు



సైకిల్ స్ప్రేయర్‌తో శివాంజనేయులు

సాగి, ఎన్నెన్నో ఇన్నోవేషన్లు వెలుగులోకి వచ్చి, సమాజానికి ఊరటను కలిగిస్తాయి. అలాంటి ఆలోచనలోంచి పుట్టిందే 'సైకిల్ పంప్'

పంటలను పట్టిన చీడ పీడల నుండి కాపాడుకునేందుకు 'పవర్ స్ప్రేయర్' వచ్చింది. ఆ తర్వాత 'సైకిల్ స్ప్రేయర్' వచ్చింది. ఈ సైకిల్ స్ప్రేయర్ ఇంజన్ 'పవర్ స్ప్రేయర్' ఇంజన్‌కన్నా కొద్దిగా తక్కువ సామర్థ్యం కలది. కానీ, పురుగు మందు పిచికారి చేయడానికి దాదాపు పవర్ స్ప్రేయర్‌తో సమానంగా మందును వెదజల్లుతుంది. స్ప్రేయర్లను మరమ్మత్తు చేయటమే వృత్తిగా పెట్టుకున్న శివాంజనేయులు రెండు స్ప్రేయర్లను మరమ్మత్తులు చేస్తున్న తరుణంలో రైతులు తమ పంట పొలం సమీపంలో నీరు వున్నవారు పురుగు మందు పిచికారికి, ఒక్కోసారి వర్షాభావం వచ్చినప్పుడు పైర్లను కాపాడుకునేందుకు మొక్కలకు నీరు పోయడానికి సులభంగా ఎక్కడికైనా తీసుకు వెళ్ళేలా ఈ సైకిల్ స్ప్రేయర్‌ను నీటి పంపుగా మార్చారు. ఈ ఇంజన్‌కు సరిగ్గా సరిపడేలా వున్న ఒక ఇంపెల్లర్‌ను వెతికి దీనితో అనుసంధానం చేయగా అది విజయవంతంగా పని చేసింది.

ఇప్పుడు సైకిల్ పంపుసెట్లు తయారై వాటిని రైతులే కాదు, గృహ నిర్మాణాల వారు, ఇతర పనులకు చిన్న పంపు ద్వారా నీటిని తోడుకునే అవసరమున్న చాలామంది దీనివైపు మొగ్గు చూపుతున్నారు. తక్కువ ఖరీదు, తేలికైంది కాబట్టి ఎక్కడికైనా సులభంగా తీసుకు వెళ్ళవచ్చు. దాదాపు 20 అడుగుల లోతు నుండి నీటిని సునాయాసంగా లాగుతుంది. ఐదారు వందల అడుగుల దూరం వరకు కూడా నీటిని పారించుకోవచ్చు. ఒక్క లీటరు పెట్రోలు దాదాపు 2 గంటల వరకు పని చేస్తుంది. కాబట్టి అన్ని రకాల పనులకు తక్కువ ఖర్చుతో నీటిని తోడుకోవచ్చు. ఇన్ని సౌకర్యాలు ఉండటం వల్ల ఎంతోమంది తమకూ ఇటువంటి పంపు తయారు చేసి ఇవ్వమని శివాంజనేయులును కోరుతున్నారు.

ఇలాంటి ప్రతి ఇంటికి, గృహ సముదాయాల (అపార్ట్‌మెంట్) వారికి, గృహ నిర్మాణం చేపట్టే వారికి, ఇటుక తయారీదారులకు, కుమ్మరి పని చేసే వారికి ఎంతో ఉపయుక్తంగా వుంటుంది. ప్రస్తుతం ఈ సైకిల్ పంపును 5 వేల రూపాయల వరకు అమ్ముతున్నానని, తనకు కొద్దిగా ఆర్థిక సహకారం అందించ గలిగితే తాను ఈ స్ప్రేయర్‌ను ఇంకా తక్కువ ధరకే అందిస్తానని అంటున్నారు శివాంజనేయులు.

ఇతని కృషి ఫలించి, అందరికీ అందుబాటులో సైకిల్ పంపుసెట్ అందించడానికి తగిన కృషి చేస్తుంది 'పల్లెసృజన'.

ఇన్నోవేటర్ శివాంజనేయులు, ఫోన్ : 9492063046


## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

దేశవ్యాప్తంగా పురాతనమైన ఇన్నోవేషన్లు (గ్రామీణ ఆవిష్కరణలు) తయారుచేసిన ఇన్నోవేటర్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను విద్యార్థులు, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఆవిష్కరణలను చూసి వారికి అవసరమైన పరికరాలను గుర్తించి వాటిని లాభదాయకంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడటంతో పాటు, కొత్తగా ఆవిష్కరణలు చేయడానికి ప్రేరణ కలిగిస్తున్నాయి. మీ పరికరాలను పల్లెసృజనతో పంచుకోవచ్చు.







హైదరాబాద్ వచ్చినప్పుడు 'పల్లెసృజన' కార్యాలయాన్ని తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి ఫోన్ చేస్తే మీ సందర్శనకు అనుకూలంగా చేస్తాం.

పల్లెసృజన కార్యాలయం చిరునామా :
77, రోడ్ నెం. 3, వాయుపురి,
సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ – 500 094.
ఫోన్ : 040-27111959, సెల్ : 96528 01700.
గూగుల్ మ్యాప్‌లో 'పల్లెసృజన' అని వ్రాస్తే మార్గం మీకు చూపిస్తుంది

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయంప్రతిపత్తి గల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము.

National Innovation Foundation-India



ఆకాశాన్ని అందుకోవాలన్న ఆశ....

## జాతీయ 12 వ ద్వైవార్షిక పోటీలు

**పుటాని స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు**

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.) తన 12వ జాతీయ ద్వైవార్షిక పోటీలకు గాను ఎవరి సహాయము లేకుండా రూపొందించిన పుటాని స్థాయికి చెందిన సాంకేతిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞానం గురించిన దరఖాస్తులను కోరుతున్నది. ఈ ఇన్నోవేషన్లను రైతులు, కళాకారులు, చేతివృత్తుల వారు, జాలర్లు, మహిళలు వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని పంపవచ్చు. మహిళలు, మారుమూల ప్రాంతాల్లో నివసించే వారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, విద్యార్థులు, స్థానిక సమాజాలకి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సృజనలు వ్యవసాయం (పనిముట్లు, యంత్రములు, కొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలైనవి), గృహోపయోగాలు, రవాణా, శక్తి (ఎనర్జీ), ఉత్పత్తి/ పరిరక్షణ, పని భారాన్ని తగ్గించటము, మూలికా వైద్యము (మానవులు మరియు జంతువులు) మొదలైన వాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని, ఎక్కువ కాలం మనగలిగి, పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆలోచనలు లేదా నమూనాలు బయటివారి సహాయము/ పర్యవేక్షణ లేకుండా తాము స్వంతంగా తయారు చేసినవై, ఇతరుల నుండి ఎటువంటి సాంకేతిక సహాయం తీసుకోకుండా రూపొందించినవై ఉండాలి. మహిళల కొరకు మహిళలచే, వికలాంగుల కొరకు వికలాంగులచే రూపొందించబడిన ఇన్నోవేషన్లు, ఉత్తమమైన సాంకేతిక జ్ఞానానికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వబడుతాయి.

ఉత్తమమైన వాటిగా గుర్తింప బడిన వాటిలో జాతీయ మొదటి **బహుమతిగా రూ. 5,00,000, జాతీయ రెండవ బహుమతిగా రూ. 3,00,000, జాతీయ మూడవ బహుమతిగా రూ. 1,00,000లను వివిధ వర్గాలలో ఇవ్వబడును.** జీవిత కాలపు సాఫల్యత పురస్కారం క్రింద రూ. 7,50,000లు గొప్ప ఇన్నోవేటర్‌కు లేదా ఇన్నోవేషన్లనే జీవితంగా ఎన్నుకున్న వారికి ఇవ్వబడును. అంతే కాదు ప్రోత్సాహక బహుమతి క్రింద రూ. 10,000లను వివిధ వర్గాలలో ఎన్నుకోబడిన ఇన్నోవేషన్లు, సమాజ శ్రేయస్సుకు, పర్యావరణానికి తోడ్పడ్డ వాటికి ఇవ్వబడును.

ఇదే కాక పుటాని స్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని వెలికి తీయటానికి తోడ్పడిన వ్యక్తులు లేదా సంస్థలకు కూడా గుర్తింపు ఉంటుంది. అదేవిధంగా సాంకేతిక జ్ఞానం కలవారు, పుటాని స్థాయిలో ఇన్నోవేషన్లను వెలికి తీయటానికి కృషి చేసిన ఎలక్ట్రానిక్/ ప్రింట్ మీడియా ఉద్యోగస్థులకి కూడా గుర్తింపు ఉంటుంది. ఈ దరఖాస్తులను **31 మార్చి, 2021** లోగా మాకు చేరేలా పంపండి.

gian

మీ దరఖాస్తులను పంపవలసిన చిరునామా :

National Innovation Foundation,
C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.
Phone: (02764) 261131/32/ 38/ 39, Fax: (079) 26731903, Email: campaign@nifindia.org, Website: www.nif.org.in

గమనిక : [illegible] http://www.nif.org.in/announcement [illegible] : 040-27113959 [illegible]

# 10వ జాతీయ ద్వైవార్షిక పోటీ విజేతలు




ఎన్.ఐ.ఎఫ్. వారు 2019లో నిర్వహించిన 10వ జాతీయ స్థాయి ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో జాతీయ బహుమతి పొందిన విజేతల వివరాలు

- జమ్మలమడక శశిమోహన్

**జాతీయ స్థాయి ప్రథమ బహుమతి**
**అంధులకు ప్రత్యేకమైన చలువ కళ్ళద్దాలు**

పేరు : అనంగ్ టాదర్.
నివాసం : పంపంపారె, అరుణాచల్ ప్రదేశ్.



23 సంవత్సరాల అనంగ్ ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నా, అంధులకి సహాయం చేసే ఈ ప్రత్యేక అద్దాలను అతను పాఠశాల స్థాయిలో చదువుతూ వుండగానే రూపొందించాడు. వాటికి అతను 'జీ4-బి' అని నామకరణం చేశాడు. చూడటానికి మామూలు చలువ కళ్ళద్దాల మాదిరే వున్నా, వీటికి సెన్సార్లు అమర్చటంతో చూపు లేనివారికి ఎదురుగా వున్న అడ్డంకులను గురించి సూచన అందుతుంది.

కంటిచూపు లేనివారు అలవాటైన ప్రదేశాలలో కొంచెం సులువేమో కాని, బయటి ప్రదేశాలకు వెళ్ళినపుడు కరెంటు స్తంభాలు, చెట్లు, వాహనాలు, ఇతర అడ్డంకులు తెలుసుకొని ముందుకు వెళ్ళడం చాలా కష్టమవుతుంది. ఒకసారి చూపులేని ఒక మహిళను చేయి పట్టుకు నడిపించుకుని రోడ్డు దాటించేటపుడు వారు పడే కష్టాలు గురించి మొదటిసారి ప్రభావితుడు అయ్యాడు. దానితో చూపులేని వారి జీవితం గురించి వారే విధంగా తమ పనులు చేసుకుంటారు, ముఖ్యంగా ముందుకు ఎలా కదులుతారు అన్నదానిపై చాలా పరిశోధన చేశాడు. ఈ పరిశోధనా క్రమంలో అతనికి చూపు లేనివారు నడిచేటపుడు భూమి, భూమికి కొద్ది ఎత్తులో వుండే అవరోధాలని తెలుసుకోవటానికి ప్రత్యేకమైన చేతికర్రలు వాడుతూ వుంటారని తెలుసుకున్నాడు. కాకపోతే నడుము కన్నా పై ఎత్తులో వున్న అవరోధాలని తెలుసుకోవాలంటే ప్రతిసారి వారు కర్రను గాలిలో తిప్పుతూ చుట్టు ప్రక్కల ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయటమే తప్ప వేరే మార్గం లేదని గ్రహించాడు. ఈ ప్రయత్నంలో వేలాడుతూ వుండే వస్తువును తాకి పడిపోయే అవకాశమూ లేకపోలేదు.



అనంగ్ తన ఆలోచనంతా గబ్బిలాలు ఏవిధంగా చీకటి వెలుగులతో సంబంధం లేకుండా ఎగురుతాయి అన్న విషయంపై దృష్టి పెట్టారు. గబ్బిలాలు కళ్ళతో చూస్తూ ఎగరవు. అవి తమ నోటితో కాని, ముక్కుతో కాని ఒక ప్రత్యేకమైన 'అల్ట్రా సౌండ్' ధ్వనిని విడుదల చేస్తాయి. ఆ ధ్వని ముందుకు ప్రసారమై ఎదురుగా ఏదైనా అడ్డు వుంటే, దానిని ఢీకొని తిరిగి వెనక్కి ప్రసారమై వాటికి తెలియచేస్తాయి. ఈ పద్ధతిలో అవి అతి వేగంగా అడ్డంకులను అధిగమిస్తూ వేగంగా ప్రయాణం చేస్తుంటాయి. ఇదే పద్ధతిని అనంగ్ కూడా ఉపయోగించ దలిచాడు.

ఇతను అందరూ వాడేటువంటి సాధారణ చలువ కళ్ళద్దాలనే తీసుకొని, కంటిచూపు లేని వారికి శబ్దము లేదా ప్రకంపనల ద్వారా వారి మార్గంలో అడ్డు వుండే ఆటంకాలను/వస్తువులను తెలియచేయాలి అనుకున్నారు. దానికి ఇతను ఆ కళ్ళద్దాలలో అల్ట్రాసోనిక్ ట్రాన్స్‌మీటర్, రిసీవర్లు మరియు మైక్రో ప్రాసెసర్లను అమర్చారు. వాటిని ధరించి ప్రయాణిస్తున్న వ్యక్తికి ఎదురుగా ఏదైనా అడ్డు వస్తే అది ఎంత దగ్గరగా వున్నది అన్నదానిపై ఆధారపడి కుడివైపు అయితే కుడి ప్రక్కన, ఎడమ వైపు అయితే ఎడమ ప్రక్కన దూరాన్ని ఆధారపడి స్వల్ప, తీవ్రత ప్రకంపనల ద్వారా తెలియచేస్తాయి. కాకపోతే అనంగ్ చూపులేని వారు కేవలం ఈ అద్దాలమీదనే ఆధారపడకుండా, వారు వాడే ఇతరత్రా సహాయకాలకి అదనంగా దీనిని వాడమని సూచిస్తున్నారు.

ఈ 'అంధులకి ప్రత్యేకమైన చలువ కళ్ళద్దాల'ను తయారు చేసినందుకు గాను 2019లో ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని ఇచ్చి సత్కరించారు.

**జాతీయ ప్రథమ బహుమతి**

**కోళ్లలో 'కొక్కెర తెగులు' నివారణకు మూలికా వైద్యం**

వర్గం : పశువైద్యం

ఇన్నోవేటరు : పెరియార్ సామి రామసామి

చిరునామా : సేలం, తమిళనాడు



తమిళనాడు రాష్ట్రం లోని సేలం జిల్లాకు చెందిన 64 సంవత్సరాల రైతు తనకి వంశ పారం పర్యంగా వచ్చిన రెండు ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇతని కి వ్యవసాయం లోకన్నా ఎక్కువ పేరు, ఆదాయం మూలికా వైద్యం వలన సమకూరుతుంది. తన పూర్వీకుల నుండి ఈ వైద్య వృత్తిని నేర్చుకొని తన స్వంత అనుభవంతో దాన్ని అభివృద్ధి చేసుకున్నారు. ఇతని ప్రత్యేకత కోళ్ళ పెంపకం దారులకి వరప్రసాదంలా తయారైంది. కోళ్ళకు వచ్చే 'కొక్కెర తెగులు' కు ఇతను తనదైన శైలిలో తానే అభివృద్ధి చేసిన ప్రత్యేకమైన మూలికా వైద్యంతో ఉపశమనం కలుగజేస్తారు.

కోళ్ళకు వచ్చే ఈ కొక్కెర తెగులు సాధారణంగా వర్షాలు ప్రారంభమైన కాలంలో సోకుతుంది. దీనికి కారణం తొలకరి రోజుల్లో భూమిపైన మొలకెత్తే పోషకాహార మొలకలను తినటం వలననే అని చెబుతారు. ఈ తినటాన్ని నివారించలేము. నియంత్రించ బడిన పరిసరాలలో పెరిగే పౌల్ట్రీ కోళ్ళకన్నా, బయట తిరిగే దేశీ కోళ్ళకి ఈ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువ. సరియైన వైద్యం అందించక పోతే కోళ్ళు ఎక్కువ సంఖ్యలో చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ వ్యాధి కారణంగా కోళ్ళ పెంపకందారులు చాలా నష్టపోతూ వుంటారు. ఈ వ్యాధి సోకిన కోళ్ళ ముఖ్య లక్షణం కోళ్ళు వేసే రెట్టలో రక్తం పడటం.

రామసామి తాను గుర్తించిన మూడు మూలికలను 40 : 20 : 40 నిష్పత్తిలో (పేటెంటు కొరకు దరఖాస్తు చేసిన కారణంగా మూలికల పేర్లు చెప్పటానికి నిరాకరించారు) కలిపి తయారు చేసిన ఔషధాన్ని వ్యాధి సోకిన పక్షికి మూడు రోజులు



తినిపిస్తారు. ఈ మందు పనితీరును పరీక్షించడానికి పూనుకున్న నిపుణుల బృందం ఆరు వారాల పాటు అనేక వేల కోళ్ళపై దీనిని ప్రయోగించింది. ఈ మందు వాడటం వలన పక్షుల మరణ శాతాన్ని 38 నుండి 13 కి తగ్గించవచ్చునని నిర్ధారణ చేశారు. ఈ వ్యాధి చికిత్సలో ఇంతమంచి ఫలితాలు ఇచ్చిన వేరే మందు ఏ రకమైన వైద్య విధానంలో కూడా లేదు. ఈ మందు వ్యాధి చికిత్సకే కాక, నివారణకి కూడా పనికి వస్తుందని చెప్తున్నారు.

ఈ కోళ్ళలో వచ్చే కొక్కెర వ్యాధి నివారణ మందుగాను తయారు చేసినందుకు గాను రామసామికి 2019లో ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో జాతీయ స్థాయిలో మొదటి బహుమతిని ఇచ్చి సత్కరించారు.

**జాతీయ ద్వితీయ బహుమతి**

**అభివృద్ధి చేసిన జొన్న కోత/నూర్పిడి యంత్రం**



వర్గం : వ్యవసాయ యంత్రాలు

ఇన్నోవేటర్ : గురుతేజ్ సింగ్

చిరునామా : మోగా, పంజాబ్.

దేశంలోనే వ్యవసాయ ఉత్పత్తులలో ముందు వరుసలో వుండే పంజాబ్ రాష్ట్రంలో 38 సంవత్సరాల 'గురుతేజ్ సింగ్' వ్యవసాయ యంత్రాలు, వాటిని రిపేర్లు చేయడంలో దిట్ట. తన స్వంత వర్క్‌షాప్‌లో అతను పంట కోత, నూర్పిడి యంత్రాలు, భూమిలో మొక్కలు నాటేందుకు గుంతలు తీసే యంత్రాలు, జొన్న కోత యంత్రాలు, చొప్ప నరికే యంత్రాలు మొదలైన వ్యవసాయ సంబంధ అనేక యంత్రాలను రైతుల అవసరాలకు అనుగుణంగా తయారు చేయటమే కాక, తనవద్దకు తెచ్చిన ఏ రకమైన వ్యవసాయ యంత్రాన్నయినా రిపేరు చేయగల సమర్థుడు.

ఈయన 2000 సంవత్సరం నుండి కూడా పంట కోత యంత్రాలు తయారు చేస్తూనే వున్నా, ఎక్కువ కారణంగా అది



జొన్న కోతకు అనువుగా లేవని గ్రహించారు. దీని కారణంగా చాలామంది రైతులు వరి, గోధుమలు కోతకు ఉపయోగించే యంత్రాలనే జొన్న కోతకు కూడా ఉపయోగించే ప్రయత్నం చేసినా, సరైన ఫలితాలు రాలేదు. ఇది గమనించిన గురుతేజ్ సింగ్ తానే జొన్న కోతకు అనువైన యంత్రం ఎందుకు తయారు చేయకూడదు అని నిర్ణయించుకొని, 2013లో జొన్న కంకులను కోసే యంత్రాన్ని తయారు చేయటమే కాక, దాన్ని గింజలను వేరు చేసే ఏ యంత్రానికైనా అనుసంధానం చేసుకునేలా రూపొందించారు. దీన్ని ఇతను త్రిభుజాకారంలో వుంచి, ఏ ఎత్తున వున్న పంటనైనా సునాయాసంగా కంకికి ఎటువంటి హాని కలుగకుండా అందులని కోసివేసే విధంగా ఏర్పాటు చేశారు. ఈ యంత్రం 5-6 కి.మీ. వేగంతో గంటకి 4.5-5 హెక్టార్ల పొలంలో జొన్న కంకులు కోసి, గింజలు కూడా వేరు చేసి ఇవ్వగలదు. గురుతేజ్ ఇంతవరకు దాదాపు 70 యంత్రాలను 2.1 లక్ష రూపాయల చొప్పున విక్రయించారు.

ఈ 'జొన్న కంకుల కోత మరియు నూర్పిడి యంత్రం'ను తయారు చేసినందుకు గాను గురుతేజ్ సింగ్ కి 2019లో ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతిని ఇచ్చి సత్కరించారు.

**జాతీయ ద్వితీయ బహుమతి**

**ట్రాక్టర్ అనుసంధానిత స్ప్రేయర్**

వర్గం : **వ్యవసాయ యంత్రాలు**

ఇన్నోవేటర్ : **గురుమీత్‌సింగ్ భూపాల్**

చిరునామా : **హనుమాన్‌ఘర్, రాజస్థాన్.**

రాజస్థాన్‌కు చెందిన 45 సంవత్సరాల గుర్‌మీత్ సింగ్ అనే రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి వెల్డింగ్ పనులలో నేర్పరి అని పేరు తెచ్చుకున్నారు. పేరుకు వ్యవసాయ కుటుంబమే అయినా ఆర్థిక పరిస్థితులు వల్ల ఇటు వ్యవసాయం లోను, అటు చదువు లోను రాణించలేక, కేవలం 3వ తరగతితో చదువు ఆపేసే పరిస్థితులు కలగడంతో కొంత కాలం తండ్రికి వ్యవసాయం





లో సహాయం చేస్తూ, కుటుంబానికి అదనపు ఆదాయం సమకూర్చాలనే ఆలోచనతో వెల్డింగ్ పని నేర్చుకొని వ్యవసాయ ఉపకరణాలను తయారు చేయటం, మరమ్మత్తులు చేయటంలో నేర్పును సంపాదించారు.

సాధారణంగా ప్రత్తి పంటలో పురుగుమందు పిచికారి చేయాల్సి వచ్చినపుడు ట్రాక్టర్ వెనక ఇద్దరు వ్యక్తులు భూమ్ (స్ప్రేయర్లను పట్టుకొని ట్రాక్టర్ నడుస్తూ వుంటే, పంటంతా సమానంగా అందేలా పురుగు మందును పిచికారి చేసేవారు. ఇది చాలా శ్రమ, సమయం, ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ. ఇది గమనించిన గుర్మీత్ 2016లో వ్యక్తుల అవసరం లేకుండా, ట్రాక్టర్ అనుసంధానితంగా, అవసరమైనంత మేరకు విస్తరించి మందును వెదజల్లేలా యంత్రాన్ని తయారు చేశారు.

ట్రాక్టర్ శక్తితోనే పని చేసే ఈ పరికరం ఎక్కువ ఎత్తు లేని పంటలలో ప్రత్యేకించి ప్రత్తి పంటలో పిచికారి చేయటానికి అనువుగా వుంటుంది. ఈ స్ప్రేయర్‌లో అర్ధచంద్రాకారంలో తిరిగే హైడ్రాలిక్ శక్తితో రెండు వేపులా పనిచేసేలా ఒక్కోవేపు 4 నాజిల్స్ ఏర్పాటు చేశారు. ఇందులో అదనపు సౌకర్యం ఏమిటంటే పిచికారి ఎత్తుని నియంత్రించేందుకు హైడ్రాలిక్ సహాయం ఉంది. ఒకేసారి 23 మీటర్ల వెడల్పులో, 2.1 మీటర్ల ఎత్తున ఈ పరికరం గంటకి 5 హెక్టార్ల చొప్పున పిచికారి చేయగలదు. ఇదే యంత్రం గంటకి 2-3 కి.మీ. వేగంతో రెండు లీటర్ల ఇంధనంతో పని చేస్తుంది. ప్రస్తుతం మార్కెట్లో వున్న మోడల్ ఖరీదు రూ. 60 వేలు.

ఈ 'ట్రాక్టర్ అనుసంధానిత స్ప్రేయర్'ను తయారు చేసినందుకు గాను గురుమీత్‌సింగ్ భూపాల్ కి 2019లో ఎన్.ఐ.ఎఫ్. వారు తమ 10వ జాతీయ ద్వైవార్షిక ఇన్నోవేషన్ మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతిని ఇచ్చి సత్కరించారు.

# రైతాంగానికి ప్రస్తుతం అవసరమున్న రైతుల కొరకు రైతులు తయారు చేసిన వ్యవసాయ పనిముట్లు



- అమ్మాపురం శివమోహన్
- పల్లె వీరారాఘవ రెడ్డి

కరోనా మహమ్మారి భయభ్రాంతుల నుండి బయటకు వచ్చిన రైతాంగం తొలకరికి సిద్ధమైంది. మళ్ళీ పొలం రూపు చేసుకోవడాలు, ఏ పంట వేస్తే బావుంటుందని ఆలోచనలు, విత్తనాలు సరిచేసుకోవడం లాంటి పనుల్లో అవిశ్రాంతంగా వున్నారు. ఈ సంవత్సరం కరోనా రైతాంగానికి కూలీల కొరతను సృష్టించే అవకాశం చాలావరకు వుందని 'పల్లెసృజన' విశ్వసిస్తోంది. ఎందుకంటే వలస కూలీలంతా వారి వారి స్వస్థలాలకు వెళ్ళిపోవటం, ఊళ్లో వున్న కూలీలు కూడా కరోనా భయంతో పదిమందితో కలిసి పని చేయటానికి భయంగా వుండటం లాంటి ఎన్నో కారణాల వల్ల కూలీల లభ్యత తక్కువగా వుండే అవకాశం మెండుగా వుంది. కాబట్టి రైతాంగం వీలైనంత వరకు తక్కువ కూలీలతో పంట పూర్తి చేసుకునేందుకు ఉపాయాలు వెతుక్కోవాల్సిన అవసరముంది. ఇందుకోసం 'పల్లెసృజన' "రైతుల కొరకు రైతులు తయారు చేసిన" కొన్ని పనిముట్లను, వాటి పనితనాన్ని ఇక్కడ మీకు వివరిస్తున్నాం. మీకు అవసరమైన వాటిని సమీకరించుకొని మీ పంటలు సమృద్ధిగా తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించాలని కోరుకుంటున్నాము.

**దుక్కి దున్నుకోవటానికి చిన్న ట్రాక్టర్ :**

ప్రకాశం జిల్లా ఇంకొల్లుకు చెందిన బుడేసాబ్ అనే రైతు మరియు మెకానిక్ పవర్ టిల్లర్‌ను (14.5 హె.పి.) 4 చక్రాల ట్రాక్టరుగా రూపాంతరం చేశారు. ఇందులో హైడ్రాలిక్ సిస్టం కూడా వుంది. ఇది తక్కువ ఖరీదులో లభ్యమై రైతుకు అవసరమైన అన్ని రకాల పనులు అంటే దుక్కి దున్నుకోవటం, విత్తనం, పురుగు మందుల పిచికారి, ట్రాలీతో ఎరువులు, పంట దిగుబడులను ఇంటికి పొలానికి చేరవేసుకోవటం లాంటి పనులన్నీ చేసుకోవచ్చు. దీని ఖరీదు కేవలం ఒకలక్ష అరవై వేల రూపాయలు (1,60,000/-) మాత్రమే. దీనితో పాటు 5 కొయ్యల గొర్రు కూడా ఇవ్వబడుతుంది. ఎకరానికి ఒక లీటరు డీజిలుతో పొలం పనులు సునాయాసంగా చేసుకోవచ్చు. ఇదే ట్రాక్టరుకు రైతు తాహతును బట్టి ఇతర పరికరాలైన రొటోవేటరు, స్ప్రేయరు, ట్రాలీ లాంటివి తయారు చేయించుకోవచ్చు.



14.5 హార్స్‌పవరు చిన్న ట్రాక్టర్

**విత్తనం వేసే పరికరాలు :**

విజయనగరం జిల్లా, పార్వతీపురం ఇన్నోవేటర్ రైతు ఒక డ్రమ్ సీడర్‌ను రూపొందించింది, గత మూడేళ్ళుగా ఎన్నో ప్రయోగాలు చేసి, ఆ ప్రాంతంలోని రైతులు మరియు వ్యవసాయ అధికారులచే మన్ననలు పొందారు. ఈ డ్రమ్ సీడర్ ద్వారా తక్కువ విత్తనం, తక్కువ ఖర్చు, తక్కువ కూలీలతో ఎక్కువ దిగుబడి సాధించడం జరిగింది. ఈ డ్రమ్ సీడర్‌తో వరితో సహా దాదాపు అన్ని రకాల విత్తనాలు, పురుగు (కలుపు) మందు, ఎరువులు ఒకేసారి విత్తుకోవచ్చు. దీన్ని మనుషులతో, ఎద్దులతో, ట్రాక్టరుతో లాగి ఎలాగైనా పని చేయించుకోవచ్చు. దీని ద్వారా విత్తనం వేసినట్లయితే దాదాపు 80 శాతం వరకు విత్తన ఖర్చు తగ్గుతుంది. వరి విత్తనం దీంతో వేస్తే దాదాపు 4 వేల రూపాయలు ఖర్చు తగ్గుతుంది. 30 నుండి 50 శాతం దిగుబడి పెరుగుతుంది. అది ఈ డ్రమ్ సీడర్ ప్రత్యేకత.

సరియైన దూరంలో సమపాళ్ళలో ఒక్కో విత్తనమే నాటుకోవడం వల్ల మొక్క మధ్య సమాంతర దూరం వుండటం, సరియైన గాలి, వెలుతురు మొక్కకు లభించటం వల్ల మొక్క బలంగా పెరిగి దానికి కావలసిన గాలి, ఎండ సమపాళ్ళలో లభించి, ఎక్కువ దుబ్బులు పెట్టడం వల్ల ఎక్కువ దిగుబడి వచ్చిందని వరి, వేరుశనగ పంటల్లో ప్రయోగాత్మకంగా నిరూపించ బడింది.

మొక్కజొన్న విత్తనాలు నాటడానికి వ్యక్తులు ఎంతో ఇబ్బందికి గురవుతుంటారు. విత్తనాన్ని నాటేందుకు చేతితో భూమిలో నొక్కి, అందులో విత్తనం వేసి, మళ్ళీ ఆ గుంతను చేతితో పూడ్చటం కొందరు చేసే పని. వరిమళ్ళలో వరికోత అయిపోయిన తర్వాత పొలం అంతా కొద్దిగా పదును (తడిగా)



ప్రత్తి, మొక్కజొన్న లాంటి విత్తనాలను సరియైన దూరంలో సులభంగా నాటేందుకు చిన్న పరికరం తయారు చేసిన గొర్లె అశోక్



మాగాణి వరి కోత తర్వాత ఎటువంటి సేద్యం చేయకుండా ఆ తడి నేలలోనే మొక్కజొన్న నాటేందుకు పరికరం

వుండటం వల్ల మళ్ళీ పొలాన్ని దున్నాల్సిన అవసరం లేకుండా ఆ తడి నేలలోనే మొక్కజొన్న వేయటం వల్ల కొంత వరకు ఖర్చులు కలిసొస్తాయని రైతులు విత్తుకుంటూ వుంటారు. అలా వేయటానికి ఈ పరికరం ఎంతో ఉపయుక్తంగా వుంటుంది. సరియైన దూరం భూమిపైన రంధ్రాలు చేసుకుంటూ వెళ్తుంది. దాని వెనక విత్తనం వేసే వ్యక్తులు ఆ రంధ్రాలలో విత్తనాన్ని వేసి, ఒక వేలితో ఆ రంధ్రాన్ని పూడిస్తే చాలు విత్తనం సరియైన దూరంలో, సరియైన లోతులో పడి చక్కగా మొలకెత్తుతుంది. పైగా సరియైన గాలి వెలుతురు లభించటం వల్ల పంట బాగా ఏపుగా పెరిగి అధిక దిగుబడి కూడా వచ్చింది. విత్తనం వేసే వ్యక్తి వరి కోత కోసిన తర్వాత పొలంలో విత్తనం వేసే వ్యక్తి ఒక్కో విత్తనానికి చేతితో రంధ్రం నొక్కి అందులో విత్తనం వేయాలంటే వేలు నొప్పితో ఎంతో బాధ పడాల్సి వుంటుంది. ఈ శ్రమనంతా తగ్గించి, సరియైన దూరంలో విత్తనం నాటే చిన్న పరికరం ఇది.

**కలుపు తీసే పరికరాలు :**

విత్తనం తర్వాత పొలాల్లో చేయవలసిన ప్రధాన పని కలుపు నియంత్రణ. విత్తనాలు కొద్దిగా మొలకెత్తి ఒక అడుగు ఎత్తయ్యాక సాళ్ళలో కలుపు తీయడం తప్పనిసరి లేకుంటే పొలంలో ప్రధాన పంటకోసం వేసిన ఎరువు అంతా కలుపు పెరగటానికే సరిపోతుంది, ప్రధాన పంటకు అందదు, పైగా ప్రధాన పంట ఎదుగుదలకు కలుపు నిరోధకంగా వుంటుంది. కాబట్టి కలుపు నియంత్రణ తప్పనిసరి. అందుకోసం పల్లెసృజన ఇన్నోవేటర్లు మూడు రకాల కలుపు తీసే పరికరాలను తయారు చేశారు.


మనుషులు, పురుషులు కూడా ఎటువంటి అలుపు లేకుండా కలుపు తీసే 'గుర్ర్'


పెద్దగా పెరిగిన కలుపు మొక్కలను తీసేందుకు 'దంతి'

మొదటిది 'గుర్ర్'. ఈ పరికరంతో 10 మంది చేసే పని కేవలం ఇద్దరితో పూర్తి చెయ్యవచ్చు. పైగా కలుపు తీయటానికి ప్రధానంగా ఆడవారే కావాల్సి వుంటుంది. ఎందుకంటే వారు మాత్రమే కూర్చుని లేదా వంగుని మొక్కల మధ్య కలుపు తీయటానికి కావలసిదో భూమిలో కలుపు మొక్కలు తీసివేస్తుంటారు. ఈ పరికరం వల్ల మనిషి వంగుని లేదా కూర్చుని పని చేయాల్సిన అవసరం లేదు. నిలబడే మగవారైనా, ఆడవారైనా సరే సునాయాసంగా ఎటువంటి అలుపు లేకుండా కలుపు నివారణ చేసుకోవచ్చు. ఇది రైతుకు మిగిలే ప్రధానమైన ఖర్చు.

రెండవది ప్రధానలో 'దంతి'. ఇది మామూలు కలుపు తీసే కావలసినాను, కొద్దిగా కలుపు మొక్కలు పెద్దవి అయినా సరే భూమిని పెళ్ళగించి తీయటానికి అనువుగా మూడు కొయ్యలను ఏర్పాటు చేయటం వల్ల రెండు రకాలుగా కలుపును సులువుగా తీసివేయవచ్చు. కలుపు కూలీలు కూడా కొంత వరకు ఆదా అవుతాయి.

మూడవది పొడి కలుపు తీసే పరికరం. దీనికి ఒక చక్రం అమర్చబడి ఒకవైపు గొర్రు కొయ్య, మరోవైపు గుంటక లాంటి పరికరం అమర్చబడి వుంటాయి కాబట్టి కలుపు పెద్దదైనా, చిన్నదైనా సరే దానికి అనుగుణమైన సాధనాన్ని కేవలం తిప్పటం ద్వారా కలుపు తీసుకుంటూ నడుచుకుంటూ వెళ్ళవచ్చు. ఎటువంటి అలుపు వుండదు. దీనివల్ల కూడా రైతుకు కలుపు కూలీల ఖర్చు చాలావరకు మిగులుతుంది.

వరిలో కూడా కలుపు తీయటానికి కూడా


పంట చాళ్లలో గొర్రు, గుంటకలా చేతితో తోసుకుంటూ కలుపు తీసే పరికరం


వరిమళ్ళలో అలుపు లేకుండా కలుపు తీసే పరికరం



ఆటో ఇంజన్‌తో తయారు చేసుకున్న పంపుసెట్

నాగశ్రీనివాస్ అనే ఒక రైతు ఇన్నోవేటర్ వరిమళ్ళలో వంగుని కలుపు మొక్కలు తీయుటంలో రైతు కూలీలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని గ్రహించి అత్యంత సులువైన, చవకైన పరికరాన్ని కనుగొన్నారు. దాన్ని కేవలం ఒక ఇనుప చువ్వతో తయారు చేశారు. దీన్ని ఎవరైనా సులభంగా తయారు చేసుకోవచ్చు. దాని సహాయంతో వరిమళ్ళలో వంగుని కలుపు మొక్కలను పీకి వేయాల్సిన అవసరం లేదు. కేవలం ఆ చువ్వలాంటి పరికరంతో సులభంగా నిలబడే కలుపు మొక్కలను పీకివేయవచ్చు.

**నీటి సరఫరా యంత్రాలు :**

విత్తనం వేసిన తర్వాత పొలంలో అవసరమయ్యే పని



స్ప్రేయర్ ఇంజన్‌తో తయారైన మినీ పంపుసెట్



ప్రత్తి మరియు లాంటి పంటలకు పిచికారి చేసే విధంగా తయారైన స్ప్రేయర్

నీటి పారుదల. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు రావో కూడా తెలియని పరిస్థితి. కాబట్టి నీటియెద్దడి నుంచి పంటలను రక్షించుకోవటానికి నీటి పారుదల ఏర్పాటు ప్రతి రైతు చేసుకుంటున్నారు. అలా కర్నూలు జిల్లా, ఆత్మకూరు సమీపంలోని 'సూరె మల్లయ్య' అనే రైతు తన ఆలోచనతో 7 కిల్ల ఆల్ ఇంజన్‌తో ఒక పంపుసెట్‌ను తయారు చేసుకుని రెండు మూడు చోట్ల వున్న తన పొలాలు అన్నిటికి ఇదే మోటరుతో ఎక్కడ అవసరం వుంటే అక్కడికి సులభంగా తీసుకు వెళ్లి తన అన్ని పొలాలకు నీటి తడులను అందించుకుంటున్నారు.

అలాగే గుంటూరు జిల్లా కేంద్రంలో గల 'హరిబాబు' అనే ఇన్నోవేటర్ పవర్ స్ప్రేయర్లను రిపేరు చేసుకుంటూ జీవనం గడిపే వారు. కాలక్రమంలో పవర్ స్ప్రేయర్ల స్థానంలో బ్యాటరీ స్ప్రేయర్లు రావటంతో ఇతని ఆదాయానికి గండి పడింది. అందుకు హరిబాబు దిగులు చెందక, తనకు వచ్చిన పనితోనే మరో ఇన్నోవేషన్‌ను తయారు చేశారు. అది పవర్ స్ప్రేయర్ ఇంజన్ తోనే అలాగే బిగించి, దాన్ని ఒక 'మినీ పంప్ సెట్' గా రూపొందించారు. వర్షాధార పంటలు వేసే



రైతులు సరియైన అదనులో వర్షాలు రాకపోతే, అప్పటికే వేసిన పంటలను రక్షించుకోవటానికి ఈ మినీ పంప్‌సెట్ ద్వారా తక్కువ ఖర్చు, తక్కువ మంది మనుషులతో తన పొలంలోని పంటను రక్షించుకోవచ్చు.

**పురుగు మందుల పిచికారి :**

ఈ తర్వాత పంట పొలాలకు అవసరమయ్యే పని పురుగు మందుల పిచికారి. ఈ సమస్య పరిష్కారానికి 'పల్లెసృజన' ఇన్నోవేటర్, చిలకలూరి పేట సమీపంలోని 'బైరవానిపాలెం' గ్రామానికి చెందిన 'సుభాని' రూపొందించిన 'బూమ్ స్ప్రేయర్' లిమ్కా బుక్ ఆఫ్ గిన్నీస్ రికార్డ్స్‌లోకి ఎక్కింది. అంతటి సమర్థవంతంగా, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పురుగు మందు పిచికారి చేసుకోవచ్చు. అలాగే సుభాని రైతు అవసరాలను కనుక్కొని వారికి అవసరమైన, అనువైన ఎన్నో రకాల స్ప్రేయర్లను రూపొందించాడు.

చిన్న చిన్న కమతాల రైతులకు హ్యాండ్ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్ల ద్వారా మందును పిచికారి చేసుకోవచ్చు కానీ, మధ్యస్థ రైతులు మరియు పెద్ద కమతాలున్న రైతులకు ఈ పద్ధతి వల్ల పురుగు మందు పిచికారి ఖర్చు తడిసి మోపెడవుతుంది. కాబట్టి వారు వీలైనంత వరకు ట్రాక్టరుతో మందు పిచికారి చేయటానికి మొగ్గు చూపుతారు. మధ్యస్థ రైతులు ఎటూ పోలేని పరిస్థితిలో అటు ఖర్చు తగ్గించుకునే వెసులు బాటు లేక, కూలీలను పోషించే స్తోమత లేక సతమతమవుతూ వుంటారు. అటువంటి వారికోసం 25 లేదా 50 లీటర్ల నీటి డ్రమ్మును ఒక చక్రాల బండిపైన పెట్టుకొని, దానికదే సోలార్ ప్యానళ్ళు అమర్చడం, మందు పిచికారి చేసే యంత్రాలను అమర్చటం ద్వారా తయారు చేసిన స్ప్రేయర్లు


ఎక్కువ విస్తీర్ణంలో పని చేసే 'బూమ్ స్ప్రేయర్'


తోపుడు బండిపై అమర్చిన స్ప్రేయర్

అటువంటి రైతుల పాలిట వరాలుగా మారాయి. ఈ స్ప్రేయర్‌తో కేవలం ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు సునాయాసంగా, నాణ్యతతో పంటపై పురుగు మందును పిచికారి చేసుకోవచ్చు. ఈ స్ప్రేయర్‌కు అమర్చిన బ్యాటరీలను ఇంటివద్ద కరెంటుతో ఛార్జింగ్ చేసుకుని పొలంలోకి వచ్చిన తర్వాత పని చేసుకుంటూ వెళ్ళవచ్చు. సోలార్ ప్యానళ్ళు కూడా ఏర్పాటు చేయబడి వుంటాయి కాబట్టి పొలంలో పనితో పాటు బ్యాటరీలు వాటంతట అవే రీఛార్జి అవుతూ వుంటాయి కాబట్టి రైతు ఎటువంటి అంతరాయం లేకుండా పొలానికి పురుగు మందు పిచికారి చేసుకోవచ్చు.

ఈ సంచికలోనే ప్రచురించిన ఇన్నోవేటర్ ఆంజనేయులు తయారు చేసిన స్ప్రేయర్ కూడా కూలీల ఖర్చును తగ్గించేదిగా వుంది. ప్రత్తి, కూరగాయలు, పొగాకు లాంటి పంటలలో ప్రతి సాలుకు తిరిగి పురుగు మందు పిచికారి చేస్తుంటారు. లేదా రెండు సాళ్ళ మధ్యలో వెళ్తూ రెండు సాళ్ళకూ ఒకేసారి మందు పిచికారి చేస్తుంటారు. ఇలా చేయటం వల్ల పురుగు మందు పంటపైన మాత్రమే కాకుండా భూమిపైన కూడా కొంత వరకు పడటం వల్ల మందు నష్టపోయే అవకాశముంటుంది. అటువంటి నష్టాలు ఏమీ లేకుండా, పైగా కూలీ ఖర్చును, శ్రమను మిగిలించే విధంగా తయారు చేయబడింది ఈ స్ప్రేయర్.

ఈ సమయంలో రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు 'పల్లెసృజన' ద్వారా వెలుగులోకి వచ్చిన వాటిని వినియోగించుకుని, తక్కువ ఖర్చుతో మీ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటారని ఆశిస్తోంది 'పల్లెసృజన'. ●

**ఈ పరికరాల కొరకు సంప్రదించండి :**

**క్రియేటివ్ మైండ్స్, ఫోన్ : 96528 01700**

# ప్రస్తుత సీజన్‌లో రైతులకు అవసరమైన, రైతుల కొరకు రైతులు తయారు చేసిన ఇన్నోవేషన్ల వివరాలు



బయోపాలీ అభివృద్ధి చేసిన 14.5 హార్స్‌పవర్‌ల సామర్థ్యం గల చిన్న ట్రాక్టరు



వరిమళ్ళలో సమర్థవంతంగా
బెరుకు మొక్కలు, కలుపు మొక్కలు
తీసివేసే అశోక్ పరికరం



బాబూరావు డ్రమ్ సీడరుతో
విత్తనం వేస్తే రైతులకు కలిగే లాభాల పంట



పొలంలో కలుపు నివారణకు
గొర్రు, గుంటుక ఒకే పరికరంలో
అమర్చబడ్డ మనిషి శ్రమతో పని చేసేది



విత్తనం వేసే మనిషి అవసరం లేకుండా
సరియైన ప్రమాణంలో
విత్తనం వేసే గొర్రు తయారు చేసిన రమేష్



పొలంలో తోసుకుంటూ
పని చేసేలా తయారైన
సైకిల్ వీడర్



# జాతీయ అవార్డు పొందిన
# గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు

- 'ఎన్.ఐ.ఎఫ్.' వారి
రెడీ టు సీల్ ప్రచురణ సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

## అభివృద్ధి చేయబడ్డ 'కంది' రకం "కుద్రత్ - 3"

**ఆవిర్భావం :**

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రైతు 'ప్రకాష్ సింగ్ రఘువంశీ' ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న 'ఆశా' కంది రకం నుండి ఎంపిక చేసిన పద్ధతిలో అనేక ప్రయోగాలు చేసి, ఈ కుద్రత్-3 అనే కంది రకం విత్తనాన్ని రూపొందించారు. ఎక్కువ కాయలు కాసే ఈ రకం కంది ఆ ప్రాంత రైతుల మన్ననలు కూడా అందుకుంది. ప్రస్తుత కాల పరిస్థితుల్లో ఎక్కువ దిగుబడి సాధించే విత్తనాల అవసరం రైతులకు ఎంతో ఉంది.



**ప్రత్యేక లక్షణం :**

- పెద్ద గింజలు.
- ఆరోగ్యంగా బలంగా ఉండే మొక్క
- వంద గింజల బరువు సుమారు 18 గ్రా.
- హెక్టారుకు 3000–3500 కిలోల దిగుబడి.

**అనువైన వాతావరణం :**

- ఉష్ణ మండలాల్లో, ఉప ఉష్ణ మండలాల్లో వేయటానికి అనువైనది.
- మొక్క ఎదిగేవరకు తడితో కూడిన వేడి వాతావరణం ఉష్ణ వాతావరణం ఉండాలి.
- కాయలు వచ్చే సమయానికి ఎండ బాగా ఉండాలి.

**ఇతర లక్షణాలు :**

- విత్తనాలను 2 సంవత్సరాల వరకు నిలువ చేసుకోవచ్చు.
- కాలానుగుణంగా పండే పంట.



## నిమ్మకాయలు కోసే యంత్రం

**సమస్య - పరిష్కారం :**

ఊరగాయల పరిశ్రమ చాలా క్రమంతో రూపుదిద్దుకున్నది. ఈ పరిశ్రమ దేశం మొత్తం వ్యాపించి వున్నా, దక్షిణ భారత దేశంలో ఎక్కువగా ఉందని చెప్పొచ్చు. పెద్దమొత్తంన ఊరగాయలు తయారు చేసే పరిశ్రమలు కొన్ని వున్నా, చాలా వరకు మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమ గానే విరాజిల్లుతున్నాయి. ఈ పరిశ్రమలో చెప్పుకోతగ్గ అంశమేమిటంటే ఇది కాలంమీద ఆధార పడిన పరిశ్రమ. నిమ్మకాయ ఒక్కటే సంవత్సరానికి రెండుసార్లు పండే పంట. ఏప్రిల్ జూన్‌లలో అదేవిధంగా సెప్టెంబర్ డిసెంబర్ మధ్య కాలంలో నిమ్మకాయలు విరివిగా పండుతాయి. ఈ సమయంలో నిమ్మకాయలు కోయడానికి కూలీలు లభించినా, ఎక్కువ వేతనాలు అడుగుతారు. ఈ సమస్యకి పరిష్కారంగా తమిళనాడుకు చెందిన ఎస్. నాగరాజన్ నిమ్మకాయలను కావలసిన సైజులో తరగడానికి ఉపయోగపడే ఒక యంత్రాన్ని కనుగొన్నారు.

**పరికరం :**

ఈ యంత్రం సహాయంతో నిమ్మకాయలను కావలసిన సైజులో సులభంగా తరగవచ్చు. ఈ యంత్రం ప్రత్యేకించి ఆహార పదార్థాల తయారీదారులకి, ఊరగాయలు, మసాలాలు తయారు చేసేవారికి ఉపయోగకరం.

**సాంకేతిక వివరాలు :**

❀ దీని పొడవు 40 అంగుళాలు, ఎత్తు 30 అంగుళాలు, వెడల్పు 40 అంగుళాలు.



❀ యంత్రం మొత్తం బరువు 350 కిలోలు.
❀ రెండు హార్స్‌పవర్‌ల ఎ.సి. మోటారు బిగించబడి వుంటుంది.
❀ 220 వోల్టుల కరెంటు అవసరమౌతుంది. 3 ఫేజులు మరియు సింగిల్ ఫేజ్ మోటార్లతో లభ్యం.
❀ యంత్రం ఆహార పదార్థాలకి వాడదగ్గ స్టీలు మరియు ఎం.ఎస్. స్టీల్‌తో తయారు చేయబడింది.

**ముఖ్యాంశాలు :**

❀ 0.75 అంగుళాల నుండి 2.5 అంగుళాల చుట్టు కొలత గల కాయలను స్ప్రింగ్ లోడ్ మెకానిజమ్ ద్వారా తరుగుతుంది.
❀ నిమిషానికి 150 నిమ్మకాయలను తరగవచ్చు.
❀ ఒక క్రమపద్ధతిలో ఒకే సైజుగల ముక్కలుగా తరుగుతుంది.
❀ తరిగిన ముక్కలను తేలికగా సేకరించవచ్చు.
❀ ఒక నిమ్మకాయను 4/ 8/ 16 ముక్కలుగా తరగవచ్చు.
❀ చాలా తక్కువ కరెంటు ఖర్చవుతుంది. గంటకో యూనిట్ కరెంటును మాత్రమే వినియోగిస్తుంది.
❀ ఒకే మనిషి ఈ యంత్రాన్ని నడపవచ్చు.
❀ ఎటువంటి వృథా ఉండదు.

**పురస్కారాలు :**

❀ 2005లో ఎన్ఐఎఫ్ వారి 3వ జాతీయ ద్వైవార్షిక



పోటీలో జాతీయ స్థాయి బహుమతి లభించింది.

## బియ్యం నుండి తవుడు, నూకలు వేరు చేసే యంత్రం



**సమస్య – పరిష్కారం :**

బియ్యం నుండి నూకను, మెరికను వేరు చేయడం అన్నది కొన్ని శతాబ్దాలుగా చేతులతో చేస్తూ వచ్చారు. ఈ ప్రక్రియ జరిగినప్పుడే రాళ్ళు, ఊక, తవుడును కూడా వేరు చెయ్యాల్సి వుంటుంది. తవుడు పొట్టు గాలికి ఎత్తి బియ్యాన్ని గింజలు చేతితో ఏర్పాల్సి వుంటుంది. ఇది చాలా శ్రమతో కూడుకున్న పని. చాలా సమయం కూడా పడుతుంది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మోహన్ శర్మ ఈ పనులన్నీ సులువుగా చెయ్యటానికి ఒక యంత్రం రూపొందించారు. గాలి కొట్టడం సూత్రంపై పనిచేసే ఈ యంత్రం సహాయంతో తవుడు, పొట్టు, మంచి బియ్యం, నూకలు, గరిక (పొట్టు ఊడని గింజలు) అన్నీ వేరు చెయ్యవచ్చు.

**పరికరం :**

ఈ యంత్రాన్ని మోహన్ శర్మ చెక్కతో తయారు చేశారు. పిండిమరకు ఉన్నట్లు ఉండే భాగంలోనుంచి బియ్యం పొయ్యాల్సి వుంటుంది. దీని క్రింద ఉండే ఫ్యాను కారణంగా బియ్యంలోని మంచి బియ్యం, నూకలు, గరిక గింజలు విడిపోయి వేరువేరు సైజులలో వున్న కన్నాల ద్వారా విడివిడిగా బైటకు వస్తాయి. ఇది బరువు ఆధారంగా వేరుచేసే పద్ధతిపై పని చేస్తుంది. రాళ్ళు ఎక్కువ బరువు కనుక అవి ముందు వస్తాయి. తరువాత బియ్యం గింజలు ఒక జల్లెడపై పడి నూక, మంచి బియ్యంగా విడిపోతాయి. ఊక, తవుడు దూరంగా విసిరివేయబడతాయి. దానికి కొంత ముందు గరిక గింజలు పడతాయి.

**సాంకేతిక వివరాలు :**

- ఈ యంత్రం 42 అంగుళాల పొడవు, 16 అంగుళాల వెడల్పు, 47 అంగుళాల ఎత్తు వుంటుంది.
- 22 అంగుళాల ఫ్యాను ఉంటుంది.
- ఈ యంత్రం ద్వారా గంటకు 40 కిలోల బియ్యం సేకరించవచ్చు.

**ముఖ్యాంశాలు :**

- ఈ యంత్రం చాలా సులభంగా, త్వరగా మంచి బియ్యం, నూకలు, గరిక గింజలు, తవుడు, ఊకను వేరు చేస్తుంది.

**పురస్కారాలు :**

- ఎన్.ఐ.ఎఫ్. 2013లో తన 7వ జాతీయ ద్వైవార్షిక పోటీలో మోహన్ శర్మని ప్రోత్సాహక బహుమతితో సత్కరించింది.

**వివరాలకు సంప్రదించండి:**

**క్రియేటివ్ మైండ్స్, ఫోన్: 9652801700**
Phone: +91 79 26732456/ 2095, Fax : +91 79 26731903
E mail: bd@nifindia.org, web : www.nif.org.in


800 సంవత్సరాల పురాతన ఆయుర్వేద ఔషధం

### 'పల్లెసృజన' కార్యాలయంలో అందుబాటులో వున్న ఆయుర్వేద ఔషధం

గత సంచికలో ప్రచురించిన 'సర్వ జ్వర నివారిణి' అనే ఆయుర్వేద చూర్ణం ప్రస్తుతం 'పల్లెసృజన' కార్యాలయంలో అందుబాటులో వుంది. కావలసిన వారు కార్యాలయానికి నేరుగా వచ్చి కానీ, ఫోను ద్వారా సంప్రదించి కొరియర్ ద్వారా తెప్పించుకోవచ్చు.

మీరు సంప్రదించాల్సిన చిరునామా

**'పల్లెసృజన' కార్యాలయము,**

**77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.**

**ఫోన్ : 040-27111959**

**సెల్ : 7416663966 (శివకుమార్)**

# సివిఆర్ పద్ధతిలో మామిడి తోటలో
# సిరులు పండించిన నాగం రఘుమారెడ్డి



- [illegible]
- పల్లె వీరరాఘవ రెడ్డి

ఒక చిన్న పిల్లాడు తనవద్ద వున్న బొమ్మలను తోటి పిల్లవాళ్లకు ఎంత గర్వంగా, ఎంత ఉత్సాహంగా, కళ్ళల్లో మెరుపుతో ఈ బొమ్మ చూశావా?, ఇదెలా వుంది? దానికన్నా ఇది బావుంది కదా?, అనీ ఎంత ఉద్వేగానికి లోనై పరిచయం చేస్తాడో అదేవిధంగా హైదరాబాద్ నగరానికి సమీపంలో గల షాద్ నగర్ మండలం, వీర్లపల్లి-నాగులపల్లి గ్రామాల పొలిమేరల్లో 30 ఎకరాల మామిడి తోట సాగు చేస్తున్న నాగర్ కర్నూలుకు చెందిన 'నాగం రఘుమారెడ్డి' కూడా తన మామిడి తోటను పరిచయం చేయటం పైన ఉదాహరణకు సరిపోతుందేమో! ఆయన సాధించిన ఫలితాలు ఆయనకే కాక, ఆయన ఉపయోగించిన సివిఆర్ పద్ధతిని కనుగొన్న చింతల వెంకట్ రెడ్డి గారికి, ఈ పద్ధతిని ప్రబోధించిన 'పల్లెసృజన'కి ఎంతో సంతృప్తినిచ్చింది. ఇంజనీరింగ్ పట్టభద్రులైన 72 ఏళ్ళ రఘుమారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉత్తమ సేవలు అందించి ప్రస్తుతం విశ్రాంత (అవిశ్రాంత) జీవనం కొనసాగిస్తున్నారు.

వ్యవసాయం అంటే మక్కువ వున్న రఘుమారెడ్డి గత 8 సంవత్సరాలుగా సేంద్రియ పద్ధతిలోనే పంటలు పండించాలని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. 30 ఎకరాల పెద్ద తోట, ఐదారు కుటుంబాలకు అక్కడే నివాసం ఏర్పాటు చేసి, వారు తోటలో పని చేసుకుంటూ ఉండేలా వారికి అన్ని వసతులు ఏర్పాటు చేశారు. కొన్ని సందర్భాల్లో వేలు, లక్షలు ఖర్చయినా, వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తూ వారికి అండదండగా నిలిచారు. సేంద్రియ పద్ధతుల్లో ఎవరు ఏది చెబితే దాన్ని ఆచరిస్తూ వస్తున్నారు. అయినా దిగుబడిలో మాత్రం ఏమాత్రం ఆశాజనకంగా లేకుండా పోయింది. ఇది ఎంతటి నిరాశకు గురి చేసిందంటే తనవద్ద పనిచేసే తోట పనివారు కూడా 'ఈ రెడ్డి చెప్పినా వినడు, తన పట్టే పట్టు, దేశమంతా అధిక మోతాదులో క్రిమి సంహారకాలు, ఎరువులు వేసుకుంటూ మంచి దిగుబడులు సాధిస్తుంటే, ఇంత పెద్ద తోట నుండి కనీస దిగుబడిని కూడా సాధించటం లేదు' అనుకునే వారట.

అయినా సరే ఆ విషపు ఆహారం సమాజానికి అందించే బదులు, పంట లేకుండా ఉండేది మేలు అన్న మొండి పట్టుదలతో తాను నమ్మిన సేంద్రియ పద్ధతిలోనే వ్యవసాయం సాగిస్తూ, వచ్చిన కాడికి దిగుబడిని చూసి సంతృప్తితో 'ఇదే నా ప్రాప్తం' అనుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ తరుణంలో ఈ సంవత్సరం తన మామిడి తోటను 'తేనెమంచు' పురుగు ఆవరించింది. యథావిధిగా తనకు సేంద్రియ వ్యవసాయానికి సలహాలు అందించేవారి సూచన ప్రకారం 'అగ్నిఅస్త్రం' తయారు చేసి పిచికారి చేయించుకుందామని హైదరాబాద్ నుండి వెళ్లి, వచ్చి



చెట్ల మొదళ్ళ వద్ద ఎరువుగా వేయటానికి సిద్ధంగా వుంచిన ఎరువు మట్టి

మిరపకాయలు వగైరా అవసరమైనవి కొనుగోలు చేసి, వాటిని మెత్తగా రుబ్బించి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తోటకు తెచ్చాడు రఘుమారెడ్డి.

ఇక దాన్ని ఎలా పిచికారి చేయాలో తెలుసుకుందాం అని మళ్ళీ సంపోదారుడికి ఫోన్ చేసి, "దాదాపు 50-60 కిలోల అగ్నిఅస్త్రానికి అవసరమైన వెల్లుల్లి, మిర్చి వగైరాలను మెత్తగా రుబ్బించి తయారు చేసి పెట్టాను, వీటిని ఎలా కలిపి పిచికారి చేయమంటారు?" అని అడిగాడు. అందుకా సంపో దారుడు "30 ఎకరాల మీ తోటలో వున్న చెట్లకు 50-60 కిలోల వెల్లుల్లి మిశ్రమం ఎలా సరిపోతుంది. క్వింటాళ్ళ కొద్దీ అవసరమౌతుంది" అన్నాడు. ఆ మాటతో దిమ్మెరపోయిన రఘుమారెడ్డి దీన్ని తయారు చేయించడానికే ఇంత వ్యయ ప్రయాసలకు లోను కావాల్సి వచ్చింది. ఇక క్వింటాళ్ళ కొద్దీ మిశ్రమం తయారు చేయించాలంటే ఎలా సాధ్యమవుతుంది అని మదనపడి నిస్పృహతో ఆ మిశ్రమాన్ని వాడనే లేదు.

ఇక ఆ రాత్రంతా ఈ సమస్యను ఎలా ఎదుర్కోవాలి? రసాయన పురుగు మందులు వాడటం తన సిద్ధాంతానికి వ్యతిరేకం. ఇన్ని సంవత్సరాలు తోటకు ఎన్నో నష్టాలకు ఓర్చి సేంద్రియ పద్ధతిలో మంచి పళ్ళు అందరికీ అందిస్తున్నానన్న తృప్తి వుండేది. ఇంత కష్ట పడుతున్నా, కుటుంబ సభ్యులు, మిత్రులు, ఆఖరికి తనవద్ద పని చేసే వారికి కూడా తాను చేసే పని నచ్చటం లేదు. అందరూ రసాయనాల వైపుకే తనను నెట్టుతున్నారు. తనకేమో అటువైపు అడుగులు వేయటం ఇష్టం లేదు. ఏం చేద్దాం అని ఆ రాత్రంతా ఆలోచిస్తూనే వున్నాడు. అలా గంటలకొద్దీ భారంగా గడుస్తుండగా తెల్లవారుఝామున తాను ఎప్పుడో - ఎక్కడో చదివిన 'చింతల వెంకట్ రెడ్డి (సివిఆర్) మట్టి వ్యవసాయ పద్ధతి' గుర్తుకు వచ్చింది.

ఇక ఆలస్యం చెయ్యలేదు మరునాడు ఉదయమే తన పనివారితో తన తోటలోనే డ్రిప్పు పైపుల కొరకు గుంత తీయించిన మట్టిని నీటిలో కలిపి తోట మొత్తం పిచికారి చేయించాడు. దానివల్ల నష్టపోయేదేముంది, ఒకటి రెండు రోజుల కష్టమే కదా అనుకున్నాడు. మరునాటికి 'తేనెమంచు' పురుగు ఉధృతి కొంత తగ్గినట్లు అనిపించింది. మరునాడు మరోసారి పిచికారి చేయించాడు. మూడో రోజు పొలమంతా కలియతిరిగి చూస్తే తేనెమంచు పురుగు ఆనవాళ్ళు కూడా ఎక్కడా కనిపించలేదు. ఆశ్చర్యపోయాడు. ఇంతటి వ్యధకు గురి చేసిన ఈ తేనెమంచు పురుగు మట్టినీరు పిచికారి చేస్తే ఆనవాళ్ళు లేకుండా పోయిందే అని వెంటనే చింతల వెంకట్ రెడ్డి గారికి ఫోన్ చేసి, తాను అప్పటి వరకు పడిన కష్టం ఆయన పద్ధతి వల్ల పొందిన ఆనందం గురించి వివరంగా చెప్పాడు. వారు వివరించిన ప్రకారం ప్రతి వారం పదిరోజులకు ఒకసారి తోటకు మట్టి నీటిని పిచికారి చేస్తూ, డ్రిప్పుల వద్ద కూడా లోపలి మట్టిని కొంత వేసుకుంటూ వచ్చాడు. మొత్తానికి కాపుకు వచ్చింది మామిడి తోట.

ఇప్పుడు తన మామిడి చెట్లకు కాసిన పండ్లను చూస్తుంటే తోటనుంచి ఇంటికి వెళ్లాలని అనిపించట్లేదు అని ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా తెలియజేశాడు. తన చెట్లకు ఇన్ని కాయలు కాస్తాయని కాని, కొన్ని చెట్ల కాయల బరువును తట్టుకోలేక క్రిందకు వంగిపోతుంటే వాటికి కర్రలను ఊతగా పెట్టాల్సి వస్తుందని కాని తాను ఎప్పుడూ ఊహించుకోను కూడా లేదన్నాడు. ఇక పండు పండిన తర్వాత వాటిని తింటుంటే 'మధురం' అంటే ఇదేనేమో అన్నంత తృప్తిని పొందాడు రఘుమారెడ్డి. గత ఎనిమిది సంవత్సరాల్లో ఏనాడూ రాని దిగుబడి వచ్చింది. ఈ వ్యాసం వ్రాయటానికి రఘుమారెడ్డి గారి తోటకు నేను, ఎపిటక్ శశిమోహన్ గారు కలిసి వెళ్ళినప్పటికే



పొలానికి వచ్చిన కాయలను తెంపిన తర్వాత మాగబెట్టడం, ప్యాకింగ్ చేయడానికి సిద్ధంగా వున్న ప్యాకెట్లు

రెండుసార్లు మామిడి కోత కోయటం జరిగిందట. అయినా ఆ చెట్లకు ఉన్న కాయలను చూపిస్తూ వారు చేస్తున్న హడావిడి చూస్తుంటే చిన్న పిల్లాడికి ఎన్నో బొమ్మలు ఒక్కసారిగా ఇస్తే వాడి కళ్ళల్లో కనిపించే ఆనందాన్ని అతనిలో చూశాం మేము. అతని కళ్ళు నవ్వుతున్నాయి. మనసు ఆనందాన్ని తట్టుకోలేక దాన్ని ఎదుటివారికి తెలియచేయటానికి తెగ ఉవ్విళ్ళూరి పోతోంది.

రఘువీరారెడ్డి మాట్లాడుతూ "ఈమధ్యనే ఒకరోజు రాత్రి విపరీతంగా గాలి వీచింది. నేను ఆరోజు ఇక్కడే తోటలో ఉన్నాను. అర్ధరాత్రి గాలి ఉధృతి కొంత తగ్గిన తర్వాత పనివారిని లేపి, బ్యాటరీ లైట్లు తీసుకొని తోటంతా కలియ తిరిగి రండి చాలా పెద్ద గాలి వీచింది, ఎన్ని పండ్లు గాలికి రాలాయో చూసి రమ్మని, నేను ఒక వైపుకు వెళ్ళాను. కానీ విచిత్రం ఏమిటంటే అంత ఉధృతంగా గాలి వీచినా తోటలో ఏమాత్రం మామిడి పండ్లు రాలిపోలేదు. మరునాడు చూస్తే మామిడి రైతులకు తీవ్ర నష్టం కలుగజేసిన ఈదురు గాలులు అని పేపర్లో వచ్చింది. తన పొలం మొత్తంలో కేవలం ఒక బుట్టెడు పండ్లు మాత్రమే రాలటం తాను మట్టిని పిచికారి చేసినందుకే ఇలా జరిగిందని ఇంతా సంతోషం వేసింది." అన్నారు.

"తోటలోని కొన్ని చెట్ల పండ్లలో కొన్ని పండ్లు ఒక కిలో తూగాయి. చాలా వరకు పండ్లు కేవలం 3 పండ్లు 2 కిలోలు తూగుతున్నాయి. తన మామిడి తోటలో ఇంతటి ఊహించని దిగుబడి వస్తుందని, వాటిని ఇంతమందికి సరఫరా చేస్తానని, ఇంత డబ్బు చూస్తానని తానేనాడు అనుకోలేదు. లక్షలకు లక్షలు ఈ తోటపై తగలేస్తున్నావు అని నేను, నా కుటుంబ సభ్యులు, ఆఖరికి పనివారు కూడా బాధ పడ్డాము. ఈ సంవత్సరం వచ్చిన దిగుబడి, వాటి తియ్యదనం, వస్తున్న డబ్బు చూసి ఆ బాధలన్నీ తీరిపోయి, మనసు ఎంతో ప్రశాంతంగా మారిపోయింది" అని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.


చేతిలో పట్టనంత కాయ సైజు


మట్టిని పిచికారి చేయుటకు ట్రాక్టర్ స్ప్రేయర్

ఇంతటి నా ఆనందానికి కారణమైన చింతల వెంకట్ రెడ్డి గారి పద్ధతిని ఉపయోగించిన మొట్టమొదటి సంవత్సరమే ఇంతటి దిగుబడి నాకు ఎంతో తృప్తిని ఇచ్చింది. ఇక ఈ పండ్లను మార్కెట్‌కు తరలించను, ఎందుకంటే ఇంత మంచి ఫలాలు మార్కెట్‌కు తరలిస్తే విషపు కుండలో అమృతపు చుక్క వేసినట్లు అవుతుంది అని తనకు పరిచయమున్న వారందరికీ ఫోన్‌లు చేసి, చాలా మందికి ఉచితంగా కొన్ని పళ్ళను ఇచ్చి, వాటి రుచి చూసేలా, మళ్ళీ మళ్ళీ ఆ పళ్ళను తినాలి అనిపించేలా చేసి, వారి ద్వారా వినియోగ దారులను సృష్టించుకొని ఇప్పుడు తానే ఎటువంటి కృత్రిమ రసాయనాలు వేయకుండా సహజసిద్ధంగా మాగబెట్టి, వాటిని 5 కిలోల ప్రకారం ఒక అట్ట పెట్టెలో ప్యాక్ చేయించి సరఫరా చేస్తున్నారు. ఆ తర్వాత వినియోగదారులకు ఫోన్ చేసి మరీ తన పండ్ల రుచి, వాటిపై వారి అభిప్రాయాలను తెలుసుకుని తాను అవలంభించిన సివిఆర్ పద్ధతి తనకే కాక, సమాజానికి కూడా సంతృప్తికరమైన రంగు, రుచి, వాసన కల మామిడి పండ్లను అందజేస్తుందని నిర్ధారించుకొని ఆ పద్ధతినే భవిష్యత్తులో కూడా కొనసాగించాలని నిర్ణయించుకొని ఇతర రైతులకు కూడా ఇదే పద్ధతిని వాడమని సిఫారసు చేస్తున్నారు.

**ఇన్నోవేటర్: చింతల వెంకట్ రెడ్డి ఫోన్ నెం.: 9866883336**

**వీరరాఘవ రెడ్డి, ఫోన్ : 8125799904**



## సవరణ

గత సంచికలో ప్రచురించిన 'గాథి అశోక్' వ్యాసంలో పొరపాటున "ఇన్నోవేటర్ గాథి అశోక్, ఫోన్ : 6305244569" గా ముద్రించడం జరిగింది. ఆ నెంబరును

**63052 445698**

గా గమనించ గలరు.

- ఎడిటర్

# డా. ఎపిజె అబ్దుల్ కలాం 'ఇగ్నైట్-2019' పోటీ విజేతలు




## దుమ్ము మీద పడకుండా బూజు దులిపే కర్ర

విద్యార్థి పేరు : స్వాధాకృష్ణ, 7వ తరగతి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఉత్తర బెంగుళూరు, కర్నాటక.

స్వస్తిక్ శుభమ్ సిత్, 6వ తరగతి, కేంద్రీయ విద్యాలయ నెం. 1, సంబల్‌పూర్, ఒడిస్సా.

ప్రతి భవనంలో అది ఇల్లు కానీ, కార్యాలయం కానీ ఇంటి పైకప్పు కానీ, సీలింగ్ ఫ్యాన్లు కానీ, బూజు కర్రతో దులిపేటప్పుడు ఆ దుమ్ము నేలమీదంతా పడటమే కాక, దుమ్ము దులుపుతున్న వారిమీద కూడా పడుతూ వుంటుంది. దీనికై దులిపే ముందు క్రిందనున్న వస్తువులపై పాత బట్టలు కప్పడము, దులిపే వారు తలకి బట్ట కట్టుకోవడం లాంటి ఏర్పాట్లు చేసుకోవడమే కాక, దులిపిన తర్వాత మళ్ళీ ఇల్లు శుభ్రం చేసుకోవాల్సి వుంటుంది. ఈ సమస్యకి పరిష్కారంగా కర్నాటక లోని స్వాధాకృష్ణ, ఒడిస్సాలోని స్వస్తిక్ శుభమ్ సిత్ అనే ఇద్దరూ ఒకే రకమైన పరిష్కారాన్ని సూచిస్తున్నారు.





బూజు దులిపే కర్రకి కొంచెం దిగువ భాగంలో తలక్రిందులుగా వుండేలా ఒక గొడుగు లాంటి ఏర్పాటు చేస్తే దులిపేటప్పుడు బూజు, దుమ్ము, ధూళి క్రింద పడదు, దులిపే వారిమీద కూడా పడకుండా ఆ తలక్రిందులుగా వున్న గొడుగులో చేరిపోతుంది. దీనిని శుభ్రం చేసుకోవడం కూడా సులువే. మన రోజువారి సమస్యకి ఎంత సులభమైన పరిష్కారం చెప్పారో కదా ఈ పిల్లలు!

స్వాధా కృష్ణకి ఈత కొట్టటం, బ్యాడ్మింటన్ ఆడటం, కంప్యూటర్‌లో సాఫ్ట్‌వేర్ కోడింగ్, చిత్రలేఖనం, పుస్తకాలు చదవటం అంటే చాలా ఇష్టం. పెద్దయ్యాక కొత్త విషయాలు కనుగొనే శాస్త్రవేత్తను అవుతాను అంటోంది ఈ అమ్మాయి.

స్వస్తిక్ శుభమ్ సిత్‌కు ప్రకృతి ప్రయోగ శాలలో



ఎక్కువ సమయం గడపటం ఇష్టమట. తోటల్లో, అడవుల్లో తిరగటం, ప్రకృతిని ఆస్వాదించటం, చెరువుల్లో ఈత కొట్టడం అంటే సరదా. పెద్దయ్యాక అంతరిక్ష పరిశోధకుడిని అవుతాను అంటాడీ అబ్బాయి.

## తినే పళ్ళానికి తగిలించగలిగే నీళ్ళ గ్లాసు

విద్యార్థి పేరు : విశ్వా గోస్వామి

**యు.కె.జి., భాస్కర్ ప్లే స్కూల్, పేతాపూర్, గాంధీనగర్, గుజరాత్.**

పార్టీలలో నిలబడి భోజనం చేయాల్సిన బఫే పద్ధతిలో ఒక చేత్తో అన్నం తినే కంచం, రెండవ చేత్తో నీళ్ళ గ్లాసు పట్టుకొని ఎలా తినాలో తెలియక, తికమక పడే చాలామంది అతిథులని చూస్తూ వుంటాం. సందర్భం నవ్వు పుట్టించేదే అయినా సమస్య తీవ్రమైనదే. ప్రతివారూ ఏదో ఒక





సందర్భంలో అనుభవించిందే. చాలాసార్లు ఇటువంటి పరిస్థితుల్లో వున్న వ్యక్తులను చూసిన తర్వాత విశ్వా గోస్వామికి ఒక అద్భుతమైన ఆలోచన వచ్చింది. చేత్తో పట్టుకునే పళ్లెంపైనే గ్లాసు తగిలించే ఏర్పాటు వుంటే ఒక చేత్తో పట్టుకుని ఇంకొక చేత్తో తింటూ, అవసరమైనప్పుడు చేతులు మార్చుకుని, మంచినీళ్ళు కూడా త్రాగవచ్చు. ఈమె సూచించిన పద్ధతి ప్రక్కనున్న బొమ్మలో విధంగా వుంటుంది. సాధారణ సమస్యకి అసాధారణ పరిష్కారం చూపించింది కదా ఈ పాప!

విశ్వా గోస్వామికి పుస్తకాలు చదవటం, డాన్సు నేర్చుకోవటం అంటే ఇష్టం. నేను పెద్దయ్యాక టీచర్ను అవుతాను అంటోందీ అమ్మాయి.

## తరగతి గదిలో తెల్ల బోర్డును తుడిచే సులువైన పద్ధతి

విద్యార్థి పేరు : **అర్పిత్ అర్యమాన్**

**9వ తరగతి, ఆర్మీ పబ్లిక్ స్కూల్, నారంగి, కామ్‌రూప్ మెట్రోపాలిటన్, అస్సాం.**

చాలా పాఠశాలల్లో నల్లబోర్డులపై చాక్‌పీస్‌తో రాసే పద్ధతి మారి, తెల్ల బోర్డులపైన మార్కర్‌లతో వ్రాసే పద్ధతి వచ్చేసింది. చాలా సందర్భాలలో అధ్యాపకులు తెల్ల బోర్డుపై మార్కర్‌తో వ్రాసేటప్పుడు చిన్న / పెద్ద పొరపాట్లు వ్రాసినప్పుడు తుడిచే డస్టరు దూరంగా టేబుల్‌పైన వుండటంతో (సాధారణంగా) వారు చేత్తోనో, వేలితోనో తుడవటం జరుగుతూ వుంటుంది. ఈ వ్రాసే ఇంకులో హానికారక రసాయనాలు వుండటంతో చర్మానికి







పాని చేయడమే కాక, శరీరంలోని ఇతర భాగాలకి, బట్టలకి అంటుకోవటం కూడా జరుగుతూ వుంటుంది. ఈ ప్రక్రియను చాలాసార్లు గమనించిన అచ్యుత్ అర్యమన్ బోర్డుపై బ్రాసే చేతికి కొంత భాగం, చూపుడు వేలికి కొంత భాగం కప్పబడి వుండేలా ఒక గ్లౌజ్ లాంటిది వుంటే బావుంటుంది అంటాడు. బోర్డుపై బ్రాసేటప్పుడు చిన్న తప్పు జరిగితే వేలితో, కొద్దిగా పెద్ద తప్పు అయితే చేతితో తుడవటం సులభం అంటాడు. ఈ పద్ధతి అవలంభిస్తే టీచర్ల పని సులువు అవటమే కాక, శుభ్రత, ఆరోగ్యకరం అని కూడా అంటాడితను.

అచ్యుత్‌కి రోబోటిక్స్ అంటే ఇష్టమే కాక, అంతర్జాతీయ స్థాయిలో రోబోటిక్స్ పోటీలలో పాల్గొనటానికి జాతీయ స్థాయి రోబోటిక్స్ పోటీలలో పాల్గొన్నాడు. ఇతనికి టెన్నిస్ ఆడటం, సైకిల్ తొక్కటం, డ్రమ్స్ వాయించటం అంటే ఇష్టం. పెద్దయ్యాక తెలియని విషయాలు తెలుసుకోవటం కోసం శాస్త్రానికే సవాలుగా నిలిచిన విషయాలకి సమాధానం కనుగొనే శాస్త్రవేత్తనవుతాను అంటాడితను.

## త్వరగా ఆరిపోయే బూట్లు

విద్యార్థి పేరు : దేవజిత్ ప్రసాద్ మాఝీ

8వ తరగతి, లక్ష్మీ జగబంధు ఇంగ్లీష్ మీడియం స్కూల్, భువనేశ్వర్, ఖోర్ధా, ఒడిస్సా.

పాఠశాలలకి,కళాశాలలకి వెళ్ళే పిల్లలు యూనిఫారంలో భాగంగా తాము వేసుకునే బూట్లు తడిసి వున్నప్పుడు పడే ఇబ్బంది అనుభవించిన వారికే తెలుస్తుంది. కాన్వాస్, స్పోర్ట్స్ షూలకి ఈ సమస్య సర్వ సాధారణం. దీనికి పరిష్కారంగా ఇటువంటి బూట్లకి మూడు పొరలు వుండి, మధ్య పొరలో వేడెక్కే ఫిలమెంట్ వుంటే, దానిని అవసరమైనప్పుడు కరెంటు సహాయంతో వేడి చేయటం ద్వారా బూట్లు త్వరగా ఆరిపోయే అవకాశం వుంటుంది అంటాడు ప్రసాద్.

ఇతనికి ఫుట్‌బాల్ ఆడటం అంటే చాలా ఇష్టం. పెద్దయ్యాక ఇంజనీర్నై, ప్రజలకి అవసరమయ్యే వస్తువులు కనుగొనాలని ఆకాంక్ష.



## 95 వసంతాల అలుపెరుగని 'సేవానిరతుడు'

# 'వైద్య' విశ్వనాథం



- పల్లె వీరరాఘవ రెడ్డి

గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళ మండలం, జూలకల్లు గ్రామానికి చెందిన ఐనముక్కల రామయ్య కుమారుడు 95 సంవత్సరాల ఐనముక్కల విశ్వనాథం. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ప్రస్తుతం కారంపూడి గ్రామ పొలిమేరల్లో గల ఒక రైతు పొలంలో కాపలి కాస్తూ కాలం వెళ్ళబుచ్చుతున్నాడు. ఈయన ఏమాత్రం చదువుకోలేదు కానీ, ప్రకృతిని కూలంకషంగా చదువుకున్నాడు అని చెప్పవచ్చు. 45 సంవత్సరాలకు పైగా ఆయుర్వేద వైద్యం చేస్తూ ఆ ప్రాంతంలో ఎంతో ఖ్యాతి గడించాడు.

విశ్వనాథం వయసులో వున్నప్పుడు అంటే దాదాపు 60 సంవత్సరాల క్రిందట నాటి నైజాం ప్రాంతం నుండి 'రామయ్య' అనే వయసు మళ్ళిన వైద్యుడు వారి గ్రామానికి వచ్చాడట. అతను చేస్తున్న వైద్యం చూస్తూ వుండేవాడట ఈయన. అలా కొద్ది రోజులు బాగా పరిచయం అయ్యాక ఒకరోజు ఆ వృద్ధునితో "తాతా నువ్వేమో నీయంతట నువ్వు మంచి మంచి వైద్యం చేస్తున్నావు. నీకా వయసు మీరిపోతోంది కదా, ఇలా నీతోనే ఈ విద్య అంతరించి పోకుండా, ఫలానా చెట్టు ఫలానా వైద్యానికి పని చేస్తుంది అని మొక్కల గురించి, రోగాల గురించి, వాటి నుండి ఉపశమనం కలిగించే చెట్ల వైద్యాలను గురించి ఎవరికైనా నేర్పిస్తే భవిష్యత్ తరాలకు అందుతుంది కదా" అన్నాడట. దానికా వృద్ధుడు "ఎవరికో నేర్పడం ఎందుకు నువ్వే కొద్ది రోజులుగా నావెంట వుండి ఎంతో శ్రద్ధతో గమనిస్తున్నావు కదా, నువ్వే నేర్చుకో నేను నేర్పుతాను" అన్నాడట. అందుకు విశ్వనాథం ఎంతో కృతజ్ఞతతో "తప్పకుండా నేర్చుకుంటాను తాతా, ఏ మొక్క ఎందుకు పనికి వస్తుందో అన్న జ్ఞానాన్ని నా తర్వాత కూడా నీలాగే మరొకరికి నేర్పించి నా తర్వాత భవిష్యత్తు తరాలకు అందేలా చూస్తాను" అని మాట కూడా ఇచ్చాడట.

ఆ తర్వాత రోజునుండి రోజూ రెండు మొక్కలను చూపించుకుంటూ, తన వైద్యం తాను చేసుకుంటూ ఆ ఔషధం ఎందుకు పనికి వస్తుంది, ఎలా తయారు చేయాలి, దాన్ని తయారు చేయటం కొరకు ఏయే మొక్కల యొక్క ఏయే భాగాలు తీసుకోవాలి, వాటిని ఎలా మేళవించి 'కల్వం' (ఒక రాతి రోలు లాంటిది)లో ఎలా మెత్తగా నూరాలి లాంటి వైద్య విధానాలన్నింటిని ఎటువంటి దాపరికం లేకుండా తన వైద్య విధానాన్ని అంతటినీ విశ్వనాథంకు ధారపోశాడు ఆ మహానుభావుడు. అలా తనకు వైద్యాన్ని, మొక్కల గుణ గణాలను నేర్పుతూ ఆ శిష్యుని చెంతలోనే తనువును కూడా చాలించాడని ఉద్విగ్న హృదయంతో, చెమ్మగిల్లిన కళ్ళతో తన గురువు గారిని జ్ఞాపకం చేసుకున్నాడు విశ్వనాథం. ఈ

తతంగం అంతా దాదాపు మూడు నెలలకు పైగానే పట్టిందట.

ఆ మూడు మాసాలు తనకు ఎంత ఆయాసమైనా, కష్టమైనా భరిస్తూ తన విద్యనంతా విశ్వనాథంకు ధారపోయటానికి ఎన్నో రకాల మొక్కలు, వైద్య విధానాలు, రోగులకు ఔషధాలను ఎలా అందించాలి, వారికి ఎలా ఉపశమనం కలిగించాలి లాంటి ఎన్నో విధానాలను నేర్పిన తన గురువు గారిని తానెప్పటికీ మరువలేనని, వారి బాటలోనే ఇప్పటికీ నడుచుకుంటూ, నా శక్తివంచన లేకుండా సమాజానికి వైద్య సేవలు చేస్తూనే వున్నానని అన్నారు విశ్వనాథం.

వయసు మీద పడటంతో ఎక్కువగా తిరగలేను కాని, మీరు ఎక్కడ ఎటువంటి మొక్క తెచ్చి చూపించినా దాని పేరు, గుణ గణాలను చెప్పగలను అంటారు ఈ 95 సంవత్సరాల వయో వృద్ధుడు విశ్వనాథం గారు. తనవద్దకు ఏ రోగి వచ్చినా దానికి తగిన నిర్మూలనా మార్గం చెబుతానని, ఆ రోగాన్ని నిర్మూలించే చెట్టు పేరు చెబుతాను, దాన్ని ఎలా ఔషధంగా తయారు చేసి, కడుపులోకి తీసుకోవటం కాని, పై పూతగా కాని ఎలా వాడాలో చెప్పి వీలైనంత త్వరలో ఉపశమనం కలిగిస్తారు. తాను వైద్యం చేస్తే పదిహేను రోజుల్లో ఆ రోగం తిరోగమనం వైపు వెళ్తుందే కాని, పెరిగే సమస్యే లేదు అని ఎంతో నమ్మకంతో అంటారు విశ్వనాథం. తనవద్ద వైద్యం అందుకున్న ప్రతి ఒక్కరు కూడా ఫర్వాలేదు బాగానే నయమైంది అన్నవారే తప్ప నీ వైద్యం నాకు పని చెయ్యలేదు అని ఎవ్వరూ అనలేదు అంటారాయన.

ఇప్పటికీ కొందరు రోగగ్రస్తులు తనవద్దకు వస్తారు అని, నాకు అందుబాటులో మూలికలు వుంటే చేసి ఇస్తాను లేదా ఆ రోగ నిరోధానికి ఫలానా మూలికలు ఈ విధంగా ఉపయోగించుకోమ్మని సలహా ఇస్తుంటాను. లేదా ఫలానా చెట్టు మూలిక తీసుకు రమ్మని వారితోనే తెప్పించుకుని ఔషధాన్ని తయారు చేసి ఇస్తుంటాను.





విశ్వనాథం గారికి ఎక్కువగా పేరు తెచ్చిన వైద్యం మహిళలు బహిష్టు అయినప్పుడు కొందరికి ఒక విధమైన నొప్పితో బాధ పడుతుంటారు దాన్ని 'ముట్టుకుంట నొప్పి' అంటారాయన. ఆ నొప్పిని నిర్మూలించడంలో తన వైద్యానికి మించిన మందు లేదంటారాయన. అలాగే పురుషుల్లో పటిలీలం వచ్చినట్లయితే దాన్ని పసరుతో తగ్గిపోతుంది అంటారు. ఇక నరాల ఇబ్బందులు, ఒళ్ళు నొప్పులు, కాళ్ళ తీపులు, తిమ్మిర్లు లాంటి వాటికి తనవద్ద అద్భుతమైన ఔషధాలు వున్నాయి అంటారు. మహిళల్లో వచ్చే 'తెల్లబట్ట', 'ఎర్రబట్ట' లాంటి రోగాల నివారణకు అవసరమైన చెట్ల పసర్లు తనకు బాగా తెలుసు అన్నారయన.

ఇక తన గురువుగారికి తాను ఇచ్చిన మాట ప్రకారం తన వైద్యాన్ని నేర్చుకోవటానికి ఎవరూ ముందుకు రావటం లేదని మదన పడుతున్న సమయంలో గత ఆరు మాసాల క్రితం కొమెర అంకారావు (జాజి) అనే 36 సంవత్సరాల యువకుడు ఇతని గురించి తెలుసుకుని విశ్వనాథం గారికి శుశ్రూషలు చేసుకుంటూ అతని వైద్య విధానాన్ని శ్రీకరం శ్రద్ధతో నేర్చుకుంటున్నారు. తన గురువుకు ఇచ్చిన మాట ప్రకారం తనకో మంచి శిష్యుడు లభించాడని భవిష్యత్ తరాలకు తన వైద్యాన్ని అందించ గలుగుతున్నందుకు ఎంతో సంతోషంగా వుందని, ఇప్పుడు తన జన్మకు సార్థకత ఏర్పడిందన్న తృప్తితో ఇక ఆ పైవాడు ఎప్పుడు పిలిచినా అప్పుడు తనవద్దకు ఆనందంగా చేరుకుంటానని తృప్తితో అన్నారు.

తనకు తన గురువు అందించినట్లుగానే ఆయుర్వేద జ్ఞానాన్ని తానుకూడా తన శిష్యుడికి అందించి భవిష్యత్తు తరాలకు అందజేయాలన్న విశ్వనాథం గారి హృదయ స్పందనకు నీరాజనాలు అర్పిస్తూ, వారి శిష్యుడు కొమెర అంకారావు ఇంకా ఎన్నో మంచి వైద్యాలను సమాజానికి అందిస్తారని ఆశిస్తోంది 'పల్లెసృజన'.

**శిష్యుడు కొమెర అంకారావు (జాజి) – 9110716458**

## డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం

# పిల్లల సృజనాత్మక పోటీలు - 2020



డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం స్మృత్యర్థం హనీబీ నెట్‌వర్క్, సృష్టి మరియు గ్యాన్ (gian) సంయుక్తంగా విద్యార్థుల "సాంకేతిక సృజనాత్మక ఆలోచనల పోటీ" నిర్వహిస్తోంది. ఈ పోటీలలో 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు లేదా ఈ మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు పాల్గొనడానికి అర్హులు.

దీనికై దరఖాస్తులు ఇంగ్లీషులో కాని, హిందీలో కాని 15 సెప్టెంబర్ 2020 లోగా గూగుల్ మాధ్యమం https://bit.ly/2Rx0NtP లోని దరఖాస్తు ద్వారా పంపవలెను.

ఈ పోటీలు పిల్లల లోని సృజనాత్మకతను పెంపొందించడానికి ఉద్దేశించబడినవి కనుక **దయచేసి పిల్లల తల్లిదండ్రులు కాని, అధ్యాపకులు కాని తమ స్వంత ఆలోచనలను పిల్లల పేరున పంపవద్దని మనవి.**

పిల్లల తల్లిదండ్రులకు మనవి చేసేది ఏమిటంటే, మీరు పిల్లలకి మన దైనందిన జీవితంలో ఎదురవుతున్న కష్టాలపై వారికొక అవగాహన కల్పించండి. పెరుగుతున్న ఖర్చులు, తగ్గిపోతున్న ఫలితాలు గురించి తెలియజేయండి. వీటిపై పిల్లలని స్వంతంగా ఆలోచింపజేసి, వారి దృష్టిలో వీటికి పరిష్కారాలు కనుగొని/ సూచించే విధంగా ప్రోత్సహించడమని మనవి. స్థానిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనడంలో పిల్లలలో 'సంవేదన' సంస్కృతిని అలవర్చడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యము.

ఈ పోటీ ఫలితాలు మన దేశపు మాజీ రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి జన్మదినమైన 15 అక్టోబర్, 2020 నాడు ప్రకటించడం జరుగుతుంది. హనీబీ నెట్‌వర్క్ ప్రతి సంవత్సరం భారత రత్న డా. కలాం గారి జన్మదినాన్ని 'పిల్లల సృజనాత్మకత మరియు ఇన్నోవేషన్' పండుగగా జరుపుకుంటోంది. ఎంపికైన ఉత్తమ ఆలోచనలకు నమూనాలు తయారు చేయటంలో, వాటికి పూర్తి రూపం కల్పించటంలో, అర్హత కలిగిన వాటికి పేటెంట్ ఇప్పించడం జరుగుతుంది.

పిల్లలు తమ ప్రయోగాల ఆలోచనలను గూగుల్ మాధ్యమం https://bit.ly/2Rx0NtP లోని దరఖాస్తు ద్వారా 15 సెప్టెంబర్ 2020 లోగా పంపించవలెను. ఆ తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను ఈ సంవత్సరం కాకుండా వచ్చే సంవత్సరపు పోటీలలో పరిశీలనకు స్వీకరించ బడతాయి.


**ఇంకా సమాచారం కావాలనుకున్న వారు క్రింది చిరునామాలో సంప్రదించండి**

**SRISTI**

Gujarat University Boys Hostel Campus,

Nr. Gujarat University SBI bank & Sport complex (Ground)

Ahmedabad - 380009, Gujarat.

Phone: 079: 27913293/ 27912792 www.sristi.org

# ఆయుర్వేద జ్ఞాన మథనం

# ఔషధ గుణాలలో మేటి 'తేనె' మరియు 'పనస'



**'తేనె'లో తియ్యదనమే కాదు ఔషధ గుణమూ ఎక్కువే:**

ప్రకృతి ప్రసాదించిన అమృత తుల్యం 'తేనె'. మానవాళి ఎన్నో రకాల రుగ్మతలకు తేనె ఔషధంగా పురాతన కాలం నాటి నుండి నేటికీ ఉపయోగిస్తున్నారు. తేనెలో అపారమైన ఔషధ విలువలు ఉన్నాయి. పూర్వం దాదాపు ప్రతి రోగానికి ఇచ్చే మందును తేనెతో కలిపి తీసుకోమనే వారు. తేనెలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువ మోతాదులో వుంటాయి. అందువల్ల ఎవరు తిన్నా తేలిగ్గా అరుగుతుంది.



అజీర్తితో బాధపడే వారు, బక్క పలుచని వారు, అల్సర్ వున్నవారు తేనె నేరుగా తీసుకోవటం వల్ల వారి సమస్యల నుండి త్వరగా ఉపశమనం పొందుతారు. తేనె మానవ శరీరంలోని దాదాపు అన్ని అవయవాల మీద దీని ప్రభావం చూపుతుంది.

మలబద్ధకం, గ్యాస్ ట్రబుల్ వున్న వారు ఒక గ్లాసు నీటిని వేడి చేసుకుని అందులో ఒక చెంచా తేనె, అర చెంచా నిమ్మరసం కలిపి తీసుకున్నట్లయితే పైన చెప్పిన బాధలన్నీ తీరిపోయి, మలం సాఫీగా రావటం జరుగుతుంది.

జీర్ణ కోశానికి తేనె మంచి మందు. కొంతమందికి ప్రేవుల్లో మలం ఉండలు కట్టుకుని వుండి మల విసర్జన చాలా



కఠినంగా జరుగుతుంటుంది. అటువంటి వారు తేనెను తీసుకోవటం వల్ల ఆ సమస్య నుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

కొందరికి జుట్టు పొడిగా మారిపోయి రాలిపోతూ వుంటుంది. అటువంటి వారు తేనెలో కొద్దిగా ఆల్కహాల్ కలుపుకొని తలకు రాసుకుని రెండు గంటల తర్వాత తల స్నానం చేసినట్లయితే జుట్టు సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. ఇది జుట్టు కండిషనర్‌గా పని చేస్తుంది.

కొందరికి ప్రేవుల్లో సమస్య వల్ల అదేపనిగా త్రేపులు వస్తూ వుంటాయి. అటువంటి వారు తేనె తీసుకోవటం వల్ల ఆ సమస్య నుండి బయట పడవచ్చు.

శ్వాసకోశ సంబంధ వ్యాధులున్న వారు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం తేనెను వాసన చూడటం వల్ల శ్వాస తేలిగ్గా జరుగుతుంది.

చర్మవ్యాధులు, కురుపులు, అల్సర్, వట్టి తల వున్న వారు తేనెను పైపూతగా ఉపయోగించుకుని, కొద్దిసేపటి తర్వాత స్నానం చేసినట్లయితే ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఇది చర్మానికి కూడా కండిషనర్‌లా పని చేస్తుంది. పెలుసుగా వున్న చర్మం కూడా మెత్తబడుతుంది.

కొందరికి నిద్రలేమి ఎక్కువగా వుంటుంది. పడుకున్నా నిద్ర రాదు, లేచినప్పుడు కళ్ళు పట్టుకోవడం లాంటి సమస్యలతో బాధపడుతుంటారు. అటువంటి వారు రాత్రి పడుకునే ముందు నీటిలో రెండు చెంచాల తేనె కలుపుకుని త్రాగినట్లయితే ఆ బాధనుండి విముక్తి పొందవచ్చు.

నోటి ఆరోగ్యానికి దివ్య ఔషధం తేనె. పళ్ళు, నాలుక, చిగుళ్ళు వాపు, చిగుళ్ళలో రక్తం కారటం ఇలా నోట్లో ఎటువంటి ఇబ్బంది వున్నా తీర్చే గుణం తేనెకు వుంది. నోటికి సంబంధించిన ఇబ్బందులున్న వారు తేనెను నోట్లో నుకుని పుక్కిలి చేసుకున్నట్లయితే ఈ బాధలన్నిటినుండి ఉపశమనం పొందవచ్చు.

**మరో ఔషధ గని 'పనస' :**

పనస పండు చాలామంది తినటానికి ఇష్ట పడరు. కారణం ఆ వాసన కొందరికి గిట్టక పోవడమైతే అతి అతి మధురంగా వుంటుంది అని కొందరి అభిప్రాయం. కానీ, ఇందులో చాలా ఔషధ గుణాలున్నాయి. పనసలో ఎన్నో పోషక విలువలున్నాయి. పనసలో మాంసకృత్తులు, క్యాల్షియం, క్రొవ్వు పదార్థాలు, భాస్వర లవణాలు, ఇనుము, పీచు పదార్థం, విటమిన్లు, క్యాలరీలు, హైపర్ టెన్షన్ తగ్గించే గుణం పనస పండు స్వంతం.

శరీరంలో ఎక్కడైనా సరే క్యాన్సర్ ప్రారంభ దశలో వున్న వారు పనస పండును ఎక్కువగా తీసుకున్నట్లయితే ఎంతో గుణం కనబడుతుంది.

పనస చెట్టు వేరును తీసుకుని మెత్తగా నూరి, నీటిలో కలిపి కషాయం చేసుకుని తీసుకున్నట్లయితే 'ఆస్తమా' వ్యాధి నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ వైద్యం పురాణ గ్రంథాల్లో కూడా వుంది. కాకపోతే ఈమధ్య దీన్ని ఎవరూ చెప్పక పోవటం వల్ల దీని వాడకం తగ్గిపోయింది.

ఇందులో పొటాషియం ఎక్కువగా వుండటం వల్ల శరీరంలోని రక్తపోటు తీవ్రతను తగ్గించే గుణం కలిగి వుంటుంది. పనస తొనలు తినటం వల్ల చర్మ సౌందర్యం కూడా



పెరుగుతుంది.

శరీరంలోని కొన్ని కణాలు చనిపోవటం వల్ల కొందరి చర్మం పొడిబారిపోయి, చూడటానికి కూడా ఇబ్బందికరంగా వుంటుంది. అటువంటి వారు అప్పుడప్పుడూ పనస తొనలను తిన్నట్లయితే చర్మానికి మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. మరీ ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే వీటిని ఎక్కువగా తింటే అరిగే గుణం తక్కువ కాబట్టి అజీర్తి చేసే అవకాశం వుంటుంది. ఇవి తీసుకున్న వారిలో మృత కణాలు మళ్ళీ జీవం పోసుకుని, చర్మం మామూలు స్థితికి వస్తుంది.

డయేరియా జబ్బు వున్నవారు వాంతులు, విరోచనాలు జరిగి మెత్తబడిపోతుంటారు. అటువంటప్పుడు రెండు మూడు పనస తొనలు వారిచేత తినిపించినట్లయితే పోయిన ఆ బలమంతా తిరిగి వస్తుంది.

కొందరికి వయసు మళ్ళటం వల్ల చర్మం విపరీతంగా ముడతలు పడుతుంది. అటువంటి వారు పనస తొనలు తీసుకున్నట్లయితే శరీరంలో ముడతలు పడే స్వభావం తగ్గుముఖం పడుతుంది. మంచి దేహ పుష్టి కలుగుతుంది.

పనస పండును చెట్టునుండి కత్తిరించిన వెంటనే విపరీతంగా పాలు వస్తాయి. ఆ పాలను సేకరించి, వాటిని బ్రాందీతో మేళవించి శరీరంపైన పైపూతగా పూసుకున్నట్లయితే శరీరంపైన చిన్న చిన్న గడ్డలు, గుల్లలు లాంటివి వున్నట్లయితే, శరీరంలో ఎక్కడైనా వాపులు వున్నా తగ్గిపోతాయి.

పనస చెక్క కూడా చాలా మంచిది అందుకే కొందరు ఇంట్లో చెక్క సామానును పనస చెక్కతో తయారు చేయిస్తారు. పనస చెక్కతో తయారైన ఫర్నీచర్ ఎంతో ఖరీదైనదిగా వుంటుంది.

ఏ కాలంలో పండే పండ్లను ఆ కాలంలో తినటం వల్ల ఎన్నో రకాల రుగ్మతల నుండి దూరంగా వుండవచ్చు. అందుకే ప్రకృతి ఆయా ఋతు పవనాలను అనుగుణంగా కొన్ని రకాల పండ్లను మనకందిస్తుంది. బాగా గమనిస్తే ఏ పండయినా అది కాసే కాలంలో కాకుండా విరుద్ధమైన కాలంలో కాసిన పండ్ల రుచిలో చాలా తేడాను గమనించవచ్చు. అందుకే ఎప్పుడు కాసే పండ్లను అప్పుడే తినటం శ్రేయస్కరం.

**గమనిక :** ఈపత్రికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు నిష్ణాతులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.
'వైద్య' ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం. : 94402 86854

**పల్లెసృజన అభిమాని 'కందుగుంట్ల శ్రీనివాస్' గారు 'సుమన్ టీవీ' ఇంటర్వ్యూలో .....**

రైతులకు నూతన టెక్నాలజీని పరిచయం చేయాలని చెప్పిన కార్యక్రమంలో భాగంగా 'పల్లెసృజన' ను గురించి ప్రస్తావిస్తూ శ్రీనివాస్ గారు మాట్లాడిన మాటలు.... "హనీబీ నెట్‌వర్క్ అని ఒకటుంది, అది దేశ స్థాయిలో వుండే సంస్థ మన తెలుగు రాష్ట్రాల్లో 'పల్లెసృజన' అనే సంస్థ ఒకటుంది. ఈ పల్లెసృజన వారు రూరల్ ఇన్నోవేషన్స్‌ను వెలుగులోకి తెస్తుంటారు. బ్రిగేడియర్ గణేశం గారి ఆధ్వర్యంలో వారు పని చేస్తూ వుంటారు, వాయుపురి (ఇసిఐఎల్)లో వుంటుంది వారి కార్యాలయము. ఇలాంటి చిన్న చిన్న పరికరాలు దాదాపు 150 దాకా వున్నాయి. కలుపు తీసే పరికరాలు, మార్కింగ్ పరికరాలు, పురుగుమందు పిచికారి పరికరాలు, వీడర్లు లాంటి వాటిని ఎన్నో తయారు చేయించారు. ఇవన్నీ చాలా తక్కువ ధరలో లభించేవి, మనదేశ రైతులకు అవి చాలా బాగా సరిపోతాయి. 'పల్లెసృజన.ఆర్గ్' అనే వారి వెబ్‌సైట్‌ను కూడా మీరు సందర్శించవచ్చు". అనగా యాంకర్ మహాలక్ష్మి గారు "మేము కూడా తప్పకుండా అక్కడికి వెళ్ళి వారి ఇన్నోవేషన్లను మా వీక్షకులకు పరిచయం చేస్తాము" అన్నారు.

అందుకు శ్రీనివాస రావు గారు సమాధానమిస్తూ "ఇది చాలా అవసరమండీ, ఎందుకంటే కేవలం రూ. 400 ఖరీదు పెట్టి 'కుర్పీ' అనే వీడర్ తీసుకున్నట్లయితే ఒక మనిషి అవలీలగా కలుపు తీసుకోవచ్చు, మరొక ఒక మనిషి సైకిల్‌ను పొలంలో తిప్పుకుంటూ పొలం పనులు చేసుకోవచ్చు, పురుగు మందు పిచికారి చేయవచ్చు, వాటి వివరాలను మీకు తెలియజేస్తాను, వాటిని మీరు చూపించినట్లయితే రైతు సమాజానికి చాలా ఉపయోగ పడుతుంది. ఈ సంస్థ గురించి చాలామందికి తెలియదు. వారివన్నీ చాలా తక్కువ ఖరీదుకు లభ్యమయ్యే పరికరాలు, అసలు ఏమీ చదువుకోని రైతులు వాళ్ళ అవసరాలను తీర్చుకోవటం కోసం తయారు చేసినవి " అన్నారు.

కందుగుంట్ల శ్రీనివాస్ గారు,

'పల్లెసృజన' గురించి ఇంతటి అవగాహనను కలిగి వుండటమే కాక, ఈ సంస్థను సమాజానికి ముఖ్యంగా రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలన్న మీ మంచి మనసుకు 'పల్లెసృజన' హృదయపూర్వక ధన్యవాదములు.

**- బ్రిగేడియర్ పోగుల గణేశం.**

**డౌహాన్ & సిటిజన్ వాట్స్‌యాప్ గ్రూప్ అడ్మిన్ శ్రీ శివశంకర్ షిండే, న్యూలైఫ్ ఫౌండేషన్, హైదరాబాద్ వారు తమ సభ్యులకు ఇచ్చిన సందేశం....**

"సభ్యులకు సూచన : ఈ గ్రూపు సభ్యులు తప్పనిసరిగా 'పల్లెసృజన' సభ్యత్వాన్ని తీసుకోగలరు. ఈ పత్రిక వలన ప్రతి ఒక్కరికీ ఏదో ఒక ఉపయోగం తప్పక ఉంటుంది. ఈ పత్రిక సభ్యత్వమే మన 'ఉమ్మడి కుటుంబం' సభ్యత్వంగా భావించి 'పల్లెసృజన' సభ్యత్వాన్ని తీసుకోవలసిందిగా మనవి. మనము ఎప్పటినుండో అనుకుంటున్న విషయం ఏమిటంటే, సభ్యత్వం ఉన్నవారిని మాత్రమే ఈ గ్రూపులో ఉంచాలని అనుకుంటున్నాము. అందువల్ల క్రమశిక్షణ కూడా ఏర్పడుతుంది. గ్రూపులో ఎంత ఎక్కువ మంది ఉన్నామన్నది కాదు, గ్రూపులో వున్నవారు ఎంత ఎక్కువ ఆరోగ్యంగా, ఎంత ఎక్కువ ఆర్థికంగా ఎదుగుతున్నామన్నదే ముఖ్యం అని గమనించ గలరు. అలాగే 'పల్లెసృజన' సభ్యత్వం తీసుకుంటున్న వారు "డౌహాన్ & సిటిజన్ గ్రూపు సభ్యులము" అని వారికి ముందుగా తెలియజేయ గలరు. ధన్యవాదములు"....

**శ్రీ శివశంకర్ షిండే గారికి,**

'పల్లెసృజన' పట్ల మీ సభ్యులకు అవగాహన పెంచాలన్న మీ తలంపుకు జోహార్లు. మీలాంటి వారి సహకారం, ప్రోత్సాహం వల్లనే 'పల్లెసృజన' రైతులకు అనువైన, అనుకూల ఖరీదులో లభ్యమయ్యే ఎన్నో రకాల ఇన్నోవేషన్లను, ఇన్నోవేటర్లను వెలుగులోకి తీసుకు రాగలుగుతున్నది. మీ గ్రూపు సభ్యులు ఇప్పటికే కొంతమంది 'పల్లెసృజన' సభ్యత్వం తీసుకున్నారు, వారందరికీ, మీకు సదా కృతజ్ఞులం.

**- బ్రిగేడియర్ పోగుల గణేశం.**

పల్లెసృజన
www.pallesrujana.org

## అమ్మకానికి సిద్ధంగా వున్న రైతుల కోసం రైతుల

# ఇన్నోవేషన్లు

### సైకిలు నాగలి



సామాన్యుడి వాహనం సైకిల్‌తో సన్నకారు రైతులు ఎవ్వరిపై ఆధారపడకుండా తమ ఇష్టమొచ్చినపుడు సేద్యాన్ని స్వయంగా కష్టపడి చేసుకోవచ్చు. ఇది చిన్న కమతాల్లో కలుపు తీయటానికి, బోదెలు చేసుకోవటానికి వీలైన గొర్రు, గుంటక దీనితోపాటు సరఫరా చేయబడతాయి.

### మోటార్ సైకిల్ ట్రాలీ



రైతులు తమ ధాన్యాన్ని, ఇతర పంటలను, కూలీలను పొలం నుండి ఇంటి నుండి పొలానికి చేరవేసుకునేందుకు ఎద్దుల బండి అవసరం లేకుండా తమ మోటార్ సైకిల్‌కే ఏర్పాటు చేసుకునే ట్రాలీ. ఇది ప్రతి రైతుకు ఎంతో ఎంతో ఉపయుక్తమైనది, అత్యవసరమైనది.

### 'హెచ్.ఆర్.ఎం.ఎన్.-99' ఆపిల్ రకం



సాధారణంగా 'ఆపిల్' పండ్లు చల్లని వాతావరణ ప్రదేశాల్లోనే పండుతాయి. మన తెలుగు రాష్ట్రాల్లోని వాతావరణంలో కూడా అనువుగా పెరిగే ఆపిల్ రకం 'హెచ్.ఆర్.ఎం.ఎన్.-99'. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఒక సాధారణ రైతు అభివృద్ధి చేయడం జరిగింది. ఈ మొక్కలను నవంబర్, డిశంబర్, జనవరిలలో నాటుకోవచ్చు. రెండు సంవత్సరాల అనంతరం కాపుకు వస్తుంది.

### సంవత్సరంలో మూడుసార్లు కాపుకు వచ్చే మామిడి రకం



సంవత్సరంలో మూడుసార్లు కాపుకు వచ్చే ఈ మామిడి (సదా బహార్, బగదాంబ ఎస్-1 & ఎస్-2) మొక్కలను గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని రైతులు అభివృద్ధి చేశారు. ఇది మన తెలుగు రాష్ట్రాల్లో, మన వాతావరణంలో కూడా అనువుగా పెరుగుతున్నాయి. గత 2018 సంవత్సరంలో మన తెలుగు రాష్ట్రాల్లో 500 మొక్కలు ఇవ్వగా అవి విజయవంతంగా పెరుగుతున్నాయి. నాటిన 3వ సంవత్సరం నుండి కాపుకు వస్తాయి.

వివరాలకు సంప్రదించండి :

క్రియేటివ్ మైండ్స్, ఫోన్ : 9652801700

PALLE SRUJANA Telugu Bi-monthly May - June 2020 RNI No. TELTEL 2012/74620

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

**ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే**














పల్లెసృజన చందాదారులు కండి. పల్లె జ్ఞానాన్ని వ్యాపింపచేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

Pay by "Phone Pe" to 9866 00 1678

QR code for Phone Pe

**చందా వివరాలు**

| వివరములు | వ్యక్తిగతం |
|---|---|
| రెండు సంవత్సరాలకి | 400/- |
| ఐదు సంవత్సరాలకి | 1,000/- |

E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org

M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023

లేదా 'ఫోన్ పే' చెయ్యాలనుకున్న వారు 9866 00 1678 నెంబరుకు పంపి మీ చిరునామా ఎస్ఎంఎస్ లేదా వాట్సప్‌లో పంపండి.